## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

RNI NO:APTEL16151






JANASAMUDRAM.COM

సంపుటి:05 | సంచిక:11 | శనివారం సెప్టెంబర్ 26,2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00




## రేవంత్ రెడ్డికి 'ఆర్యదాన్ ముహమ్మద్ -2026' అవార్డు ప్రదానం

- కేరళలోని నిలంబూర్‌లో అవార్డు ప్రదానం.
- కేసీ వేణుగోపాల్ చేతుల మీదుగా అవార్డు స్వీకరణ.
- అవార్డుకు కేరళం వెలుపల నుంచి ఎంపికైన తొలి వ్యక్తిగా రేవంత్.
- ఆర్యదాన్ ముహమ్మద్ సేవలు, స్ఫూర్తి చిరస్మరణీయమని వ్యాఖ్య.
- స్వేచ్ఛ, ప్రజాస్వామ్యం, లౌకికవాదం, రాజ్యాంగ పరిరక్షణకు కట్టుబడాలని పిలుపు.

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్ఠాత్మక 'ఆర్యదాన్ ముహమ్మద్-2026' అవార్డును స్వీకరించారు. కేరళం రాష్ట్రంలోని నిలంబూర్‌లో ఆర్యదాన్ ముహమ్మద్ ఫౌండేషన్ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపీ, పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ కేసీ వేణుగోపాల్ చేతుల మీదుగా ముఖ్యమంత్రి ఈ అవార్డును అందుకున్నారు.
ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఆర్యదాన్ ముహమ్మద్ జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన ప్రతిష్ఠాత్మక అవార్డును అందుకోవడం ఎంతో గౌరవంగా భావిస్తున్నానని అన్నారు. ఎంపిక చేసిన జ్యూరీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రతిష్ఠాత్మక అవార్డుకు కేరళం వెలుపల నుంచి ఎంపికైన తొలి వ్యక్తిని కావడం మరింత గౌరవంగా భావిస్తున్నానని పేర్కొన్నారు.

"నేను కేరళం వచ్చిన ప్రతిసారీ ఎంతో ఆత్మీయ స్వాగతం లభించింది. రాహుల్ గాంధీ నాయకత్వంలో సాగిన భారత్ జోడో యాత్ర కోసం ఇక్కడికి వచ్చాను. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కూడా ఇక్కడికి వచ్చాను. కేరళం నాకు ఎంతో ఆత్మీయమైనది. కేరళం ప్రజలు లౌకికవాదానికి కట్టుబడి ఉన్నందుకు కృతజ్ఞతలు. ఆర్యదాన్ ముహమ్మద్ ఒక గొప్ప రాజకీయ నాయకుడు. ఎనిమిదిసార్లు ఎమ్మెల్యేగా ప్రజలకు సేవలందించారు. పలువురు ముఖ్యమంత్రుల వద్ద నాలుగుసార్లు మంత్రిగా పనిచేశారు. కేరళం రాజకీయాల్లో ఆయన ఒక చాణక్యుడిలా ఉండేవారు" అని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఆర్యదాన్ ముహమ్మద్ నిలంబూర్, కేరళంలో కాంగ్రెస్ పార్టీకి ఒక మహావృక్షంలా ఉండేవారని గుర్తుచేశారు. ఆయన తన జీవితమంతా స్వేచ్ఛ, ప్రజాస్వామ్యం, లౌకికవాదం, రాజ్యాంగ పరిరక్షణ కోసం పోరాడారని చెప్పారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం ఆర్యదాన్ స్ఫూర్తితో మనమంతా కలిసికట్టుగా పోరాటం చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యదాన్ ముహమ్మద్ ఫౌండేషన్ చైర్మన్ ఆర్యదాన్ షౌకత్, కేరళం మంత్రులు,



## ఈసారి లక్షా 24 వేల వినాయక విగ్రహాల ఏర్పాటు: డీజీపీ సీవీ ఆనంద్

తెలంగాణలో ఈసారి (2026) లక్షా 24 వేల వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసినట్లు డీజీపీ సీవీ ఆనంద్ తెలిపారు. 2026 సెప్టెంబర్ 25న వినాయక నిమజ్జనాలు కొనసాగుతున్న సందర్భంగా కీలక వివరాలను వెల్లడించారు. ఐసీసీసీ, డీజీపీ కార్యాలయం నుంచి నిమజ్జన ప్రక్రియను నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు చెప్పారు.రాష్ట్రవ్యాప్తంగా అధికారిక లెక్కల ప్రకారం మొత్తం 1,24,000 వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఇవి జియో ట్యాగింగ్, సంబంధిత పోర్టల్‌లో నమోదైన సమాచారం ఆధారంగా చెప్తున్న వివరాలుగా పేర్కొన్నారు.

2లో..



2లో..

## ఈ నెలాఖరు నాటికి 'సర్' ప్రక్రియ పూర్తి చేయండి: సుదర్శన్‌రెడ్డి

వికారాబాద్ కలెక్టరేట్, తాండూరు పట్టణం, న్యూస్‌టుడే: రాష్ట్ర వ్యాప్తంగా 60 శాతం ఓటర్లకు నోటీసులు పంపిణీ చేశామని, ఈ నెలాఖరు నాటికి 'సర్' ప్రక్రియ పూర్తి చేయిస్తామని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సి.సుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఆయన జిల్లా కలెక్టర్ దీపక్ తివారితో కలిసి వికారాబాద్ పట్టణంలోని ఆలంపల్లి, శివారెడ్డిపేట, తాండూరులో పర్యటించారు.

## పవన్ సమక్షంలో జనసేనలో చేరిన వైకాపా నేతలు



అమరావతి: వైకాపా నుంచి పలువురు ముఖ్య నేతలు జనసేన పార్టీలో చేరారు. తుని నియోజకవర్గానికి చెందిన వైకాపా నేత యనమల కృష్ణుడు, హిందూపురం నియోజకవర్గం నుంచి నవీన్ నిశ్చల్.. ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ (ఘుఝుఅ ఖుశ్రీఝుఅ)సమక్షంలో జనసేన కండువా కప్పుకొన్నారు. వీరితో పాటు.. ఏలూరు డీసీసీబీ మాజీ ఛైర్మన్ పీవీఎల్ఎన్ నరసింహరాజు, వైకాపా కందుకూరు, సర్వేపల్లి, కనిగిరి నియోజకవర్గాల పరిశీలకుడు మన్నెమాల సుకుమార్ రెడ్డి, కాంగ్రెస్ నాయకురాలు అయితాబత్తుల సుభాషిణి, తుని వైకాపా నాయకుడు పొలినాటి శేషగిరిరావు, తణుకు వైకాపా నాయకుడు దిరిశాల కృష్ణ శ్రీనివాస్, శ్రీకాళహస్తికి చెందిన వైకాపా నేత సత్రవాడ ప్రవీణ్, మిద్దెల హరి, ముమ్మిడివరం మాజీ ఏఎంసీ ఛైర్మన్ కుడిపూడి శివన్నారాయణ నరసరావుపేట నుంచి ఏలూరి ప్రసాద్ జనసేనలో చేరారు. వారందరికీ పవన్ కల్యాణ్ జనసేన కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానం పలికారు. పార్టీ సిద్ధాంతాలను బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని, అందరినీ కలుపుకొని వెళ్లి పార్టీ ఉన్నతి కోసం పని చేయాలని పవన్ సూచించారు. జనసేన పార్టీ సిద్ధాంతాలు, పరిపాలనలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నిబద్ధత, సంస్కరణలకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు వారు తెలిపారు.






## ఏఐని కట్టడి చేద్దాం... మానవ నియంత్రణలోనే ఏఐ అభివృద్ధి ఉండాలి..



- » చైనా, అమెరికా పైనే ఎక్కువ బాధ్యత ఉంటుంది
- » అమెరికా పర్యటనలో చైనా అధ్యక్షుడు జిన్ పింగ్
- » వైట్‌హౌస్‌లో ట్రంప్, జిన్‌పింగ్ చర్చలు ప్రారంభం
- » జిన్ పింగ్‌కు డొనాల్డ్ ట్రంప్ ఘన స్వాగతం

కృత్రిమ మేధ (ఏఐ) అభివృద్ధి ఎప్పుడూ మానవ నియంత్రణలోనే ఉండాలని, అది ప్రజల శ్రేయస్సుకే ఉపయోగపడాలని చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ అన్నారు. ఏఐలో ముందున్న అమెరికా, చైనాలకు దాన్ని మంచి కోసం వాడే సామర్థ్యంతో పాటు బాధ్యత కూడా ఉందని నొక్కి చెప్పారు. అధికారిక పర్యటనలో భాగంగా వాషింగ్టన్ వచ్చిన జిన్‌పింగ్, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో చర్చలకు ముందు వైట్‌హౌస్‌లో ఈ వ్యాఖ్యలు చేశారు.
ఓవల్ ఆఫీస్‌లో జరుగుతున్న చర్చల్లో బలహీనంగా ఉన్న వాణిజ్య యుద్ధ విరమణ ఒప్పందం, తైవాన్, ఏఐ అంశాలు ప్రధానంగా రానున్నాయి. వీటితో పాటు ఇరాన్‌కు, ఉక్రెయిన్‌తో యుద్ధం చేస్తున్న రష్యాకు చైనా ఇస్తున్న మద్దతు కూడా ప్రస్తావనకు వచ్చే అవకాశం ఉంది.

2లో..



## హైదరాబాద్ లో అత్యధిక ధర పలికిన టాప్ 5 లడ్డూల లిస్టు

- కీర్తి రిచ్‌మండ్ విల్లాస్ -- 1.01 కోట్లు
- బాలాపూర్ గణేష్ -- 39 లక్షలు
- ది కోహినూర్ -- 30.50 లక్షలు
- మై హోమ్ భూజా -- 25 లక్షలు
- మై హోమ్ మంగళ -- 21.11 లక్షలు

2 లో

హైదరాబాద్ లో అత్యధిక ధర పలికిన టాప్ 5 లడ్డూల లిస్టు
వినాయక చవితి 2026 సందర్భంగా ఈ సారి లడ్డూ వేలంలో రికార్డు ధరలు పలికాయి. హైదరాబాద్ గణేష్ నిమజ్జన వేడుకల్లో భాగంగా నిర్వహించే లడ్డూల వేలంలో అత్యధిక ధర పలికిన టాప్ 5 లడ్డూ వేలం పాటల వివరాలు ఇలా ఉన్నాయి.

**1. కీర్తి రిచ్‌మండ్ విల్లాస్ (బండ్లగూడ) :**
హైదరాబాద్ లడ్డూ వేలం చరిత్రలోనే సరికొత్త రికార్డు సృష్టిస్తూ కీర్తి రిచ్‌మండ్ విల్లాస్ సొసైటీకి చెందిన 5 కిలోల లడ్డూ ప్రసాదం ఏకంగా 1.01 కోట్ల రూపాయల భారీ ధర పలికింది.

## నకిలీ 'సెజ్' పేరుతో రూ.5.68 కోట్ల జీఎస్టీ ఎగవేత

హైదరాబాద్:
నకిలీ ఎస్ఈజెడ్ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ జత చేసి రూ.5.68 కోట్ల జీఎస్టీ ఎగవేసిన నిందితుడిని కేంద్ర జీఎస్టీ అధికారులు అరెస్టు చేశారు.



మిగతాది 2లో

# నకిలీ 'సెజ్' పేరుతో రూ.5.68 కోట్ల జీఎస్టీ ఎగవేత

మొదటిపేజీ తరువాయి

పక్కా సమాచారం ఆధారంగా రంగారెడ్డి కేంద్ర వస్తు పన్ను విభాగం (సీజీఎస్టీ) కమిషనరేట్ అధికారులు, హైదరాబాద్ జోన్ ప్రిన్సిపల్ చీఫ్ కమిషనర్ అరుణ్ కుమార్, రంగారెడ్డి సీజీఎస్టీ కమిషనర్ అజాజుద్దీన్ మార్గదర్శకత్వంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలోని శ్రీ తిరుమల సర్వీసెస్ సంస్థ ప్రధాన కార్యాలయం, అలాగే సంస్థ యజమాని దారా రవికిశోర్ నివాసంలో తనిఖీలు నిర్వహించారు.

దర్యాప్తులో రవికిశోర్ తన సంస్థను స్పెషల్ ఎకనమిక్ జోన్ (ఎస్ఈజెడ్) యూనిట్‌గా తప్పుడు వివరాలతో నమోదు చేయించినట్లు ఆరోపణలు వచ్చాయి. దీంతో జీఎస్టీ చెల్లించకుండా జీరో--రేటెడ్ సరఫరాలుగా వస్తువులను కొనుగోలు చేసే ప్రయోజనాన్ని పొందినట్లు అధికారులు గుర్తించారు. సంస్థ ఎస్ఈజెడ్ హోదాను క్లెయిమ్ చేసేందుకు సమర్పించిన విశాఖపట్నం స్పెషల్ ఎకనమిక్ జోన్ (వీసెజ్) డెవలప్‌మెంట్ కమిషనర్ జారీ చేసినట్లు చూపిన అనుమతి లేఖ నకిలీదిగా విచారణలో తేల్చారు.

రూ.30 కోట్ల విలువైన పన్ను విధించదగిన సరఫరాలపై రూ.5.68 కోట్ల జీఎస్టీ ఎగవేత జరిగినట్లు లెక్కించారు. రవికిశోర్‌ను ఈనెల 24న సీజీఎస్టీ చట్టం, 2017లోని సెక్షన్ 69 కింద అరెస్ట్ చేసి, న్యాయస్థానంలో హాజరుపరిచారు. న్యాయస్థానం ఆయనకు 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీ విధించింది. తదుపరి దర్యాప్తు కొనసాగుతున్నట్లు ప్రిన్సిపల్ చీఫ్ కమిషనర్ అరుణ్ కుమార్, ప్రిన్సిపల్ కమిషనర్ అజాజుద్దీన్ తెలిపారు.

# కడియం అనర్హతపై మళ్లీ చర్చ.

ఇద్దరి విషయంలోనూ విచారణ జరిపి, వారి వాదనలు స్వీకరించిన స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ గత మార్చి 11న ఇద్దరిపై దాఖలైన అనర్హత పిటిషన్లను కొట్టివేశారు. ఫిరాయింపునకు సంబంధించి తగిన ఆధారాలు లేవని పేర్కొన్నారు. దీంతో కడియం శ్రీహరి వ్యవహారానికి అప్పట్లో తెరపడినట్లయింది.

**'కడియం'పై ఆ ప్రభావం ఎంత?**

మార్చి 11న స్పీకర్ ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ బీజేపీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. విచారణ అనంతరం సెప్టెంబర్ 18న తెలంగాణ హైకోర్టు స్పీకర్ నిర్ణయాన్ని పక్కనపెట్టి దానం నాగేందర్‌ను అనర్హుడిగా ప్రకటించింది. 2024 ఏప్రిల్ 23నుంచి ఆయన అసెంబ్లీ సభ్యత్వం రద్దయినట్లుగా కోర్టు పేర్కొంది. ఖైరతాబాద్ అసెంబ్లీ స్థానం ఖాళీ అయినట్లుగా కూడా ప్రకటించింది. దీంతో హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ దానం నాగేందర్ సుప్రీంకోర్టును ఆశ్రయించగా గురువారం ఆయన పిటిషన్‌ను కొట్టివేసింది. అదే రోజు స్పీకర్ కొట్టివేసిన కడియం శ్రీహరి అనర్హత పిటిషన్ విషయంలోనూ తదుపరి న్యాయపరమైన పరిణామాలు ఎలా ఉంటాయన్న చర్చ ఉమ్మడి జిల్లా రాజకీయాల్లో మొదలైంది.

**'కడియం'పై చేసిన ఫిర్యాదులేంటి..?**

2023, డిసెంబర్ అసెంబ్లీ ఎన్నికల్లో స్టేషన్‌ఘన్‌పూర్‌నుంచి కడియం శ్రీహరి బీఆర్ఎస్ అభ్యర్థిగా గెలిచారు. అనంతరం 2024 మార్చి 31న సీఎం రేవంత్‌రెడ్డి, అప్పటి తెలంగాణ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ దీపాదాస్ మున్షీల సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నట్లు బీఆర్ఎస్ నేతలు ఫిర్యాదులో పేర్కొన్నారు. అదే సమయంలో ఆయన కుమార్తె కడియం కావ్య కాంగ్రెస్ వరంగల్ లోక్‌సభ అభ్యర్థిగా బరిలోకి దిగి విజయం సాధించారు. కడియం శ్రీహరి పార్టీ మార్పు, కుమార్తె తరఫున కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రచారం చేయడం, బీఆర్ఎస్ కేసీఆర్ తదితరులపై చేసిన విమర్శలు కూడా అప్పట్లో బీఆర్ఎస్ అనర్హత పిటిషన్‌లో ప్రధానంగా ప్రస్తావించిన అంశాల్లో ఉన్నాయి.

# పాక్ స్థావరాలను ధ్వంసం చేసిన బ్రహ్మోస్

మొదటిపేజీ తరువాయి

యూపీలో అమలు చేస్తున్న 'వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రొడక్ట్' విధానాన్ని అమిత్ షా అభినందించారు. గతంలో ఇక్కడి ప్రజలు ఉపాధి కోసం ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లేవారని.. కానీ, ఎన్డీయే ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత పరిస్థితులు మారాయన్నారు. గతంలో నేరపూరిత వాతావరణం ఉన్న రాష్ట్రం.. ఇప్పుడు ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ నాయకత్వంలో రక్షణ రంగం, వాహన ఉత్పత్తి, వైద్యపరికరాల తయారీ వైపు దూసుకెళ్తోందని కితాబిచ్చారు. సరిగ్గా 12 ఏళ్ల క్రితం ఇదే రోజున (సెప్టెంబర్ 25) ప్రధాని మోదీ 'మేక్ ఇన్ ఇండియా' నినాదం తీసుకొచ్చినట్లు అమిత్ షా గుర్తు చేశారు.

# ఈ నెలాఖరు నాటికి 'సర్' ప్రక్రియ పూర్తి చేయండి: సుదర్శన్‌రెడ్డి

మొదటిపేజీ తరువాయి

జిల్లాలో చేపట్టిన ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను ఎన్నికల మార్గదర్శకాలకు అనుగుణంగా ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పూర్తి చేయాలని సూచించారు. ఇప్పటివరకు ఎన్ని నోటీసులు జారీ చేశారు. ఇంకా ఇవ్వాల్సిన నోటీసులు ఎన్ని అని బీఎల్వోలను అడిగి తెలుసుకున్నారు.

అనంతరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఈఆర్వోలు, తహసీల్దార్లతో సమీక్షించారు. అర్హత ఉన్న ఏ ఒక్క ఓటరు పేరును జాబితా నుంచి తొలగించకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రాజకీయ నాయకులతో సమావేశాలు నిర్వహించాలని ప్రతి దశను సమర్థంగా పూర్తి చేయాలన్నారు. ముందుగా కలెక్టరేట్‌లో పోలీసు గౌరవ వందనం స్వీకరించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటాచారి, శిక్షణ కలెక్టర్ సచిన్ బస్వరాజ్ గుట్టూర్, డీఎస్పీ అంజయ్య, డీఆర్వో స్వర్ణలత, ఆర్డీవోలు వాసుచంద్ర, అనిత, వికారాబాద్, పరిగి, కొడంగల్ పుర కమిషనర్లు, ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

# ఏఐని కట్టడి చేద్దాం... మానవ నియంత్రణలోనే ఏఐ అభివృద్ధి ఉండాలి..

మొదటిపేజీ తరువాయి

**మా ఇద్దరి మధ్య గొప్ప స్నేహం: ట్రంప్**

జిన్‌పింగ్‌కు ఎయిర్ పోర్టులో ఘనంగా స్వాగతం పలికిన ట్రంప్, తమ ఇద్దరి మధ్య "నిజంగా గొప్ప స్నేహం" ఉందన్నారు. రెండు దేశాల సమస్యల పరిష్కారంలో "అద్భుతమైన పురోగతి" సాధించామని చెప్పారు. చర్చల్లో భద్రత, సాంకేతికత, ఏఐపై దృష్టి పెడతామని, అమెరికా--చైనా వాణిజ్య సంబంధాల బలోపేతానికి కృషి చేస్తున్నామని తెలిపారు.

**ఇరు దేశాల మధ్య విశ్వాసం పెరగాలి: జిన్ పింగ్**

చైనా, అమెరికా మధ్య పరస్పర విశ్వాసం పెరగాలని జిన్ పింగ్ అన్నారు. శాంతియుతంగా కలిసి ఉండాలని, ఘర్షణలను నివారించాలని కోరారు. రెండు దేశాల ప్రయోజనాలు మిళితమై ఉన్నాయని స్పష్టం చేశారు.

# హైదరాబాద్ లో అత్యధిక ధర పలికిన టాప్ 5 లడ్డూల లిస్టు

మొదటిపేజీ తరువాయి

విల్లా నివాసితులంతా కలిసి గ్రూపుగా ఈ వేలం పాటలో పాల్గొని దీనిని దక్కించుకున్నారు. లాస్ట్ ఇయర్ ఇక్కడి లడ్డూ 2.32 కోట్ల రూపాయలు పలికిన సంగతి తెలిసిందే.

**2. బాలాపూర్ గణేష్ లడ్డూ:**

తెలంగాణలోనే అత్యంత ప్రసిద్ధి చెందిన, చారిత్రాత్మక బాలాపూర్ లడ్డూ వేలంలో సరికొత్త ఆల్-టైమ్ రికార్డు నమోదైంది. అర్బన్ రియాల్టీ గ్రూప్ వ్యవస్థాపకుడు సామ ప్రణీత్ రెడ్డి ఈ 21 కిలోల బంగారు పూత పూసిన లడ్డూ ప్రసాదాన్ని 39 లక్షలకు దక్కించుకున్నారు. 1994లో కేవలం 450 రూపాయలతో ప్రారంభమైన బాలాపూర్ లడ్డూ ప్రస్థానం ప్రస్తుతం 39 లక్షలకు చేరడం విశేషం.

**3. ది కోహినూర్ (అరో రియాల్టీ) :**

హైదరాబాద్‌లోని మరో లగ్జరీ రెసిడెన్షియల్ కమ్యూనిటీ ది కోహినూర్ బై అరో రియాల్టీలో సైతం భక్తులు పోటీపడి వేలం పాడారు. ఇక్కడి వినాయకుడి లడ్డూ ప్రసాదం అత్యధికంగా 30.50 లక్షల రూపాయల ధర పలికి అందరినీ ఆకర్షించింది.

**4. మై హోమ్ భుజా (రాయదుర్గం) :**

ఐటి కారిడార్‌లోని ప్రముఖ గేటెడ్ కమ్యూనిటీ మై హోమ్ భూజా లో గణేష్ లడ్డూ వేలానికి విపరీతమైన పోటీ లభించింది. లడ్డూ ప్రసాదం ఈ ఏడాది 25 లక్షల భారీ ధర పలికి టాప్ 4లో నిలిచింది.

**5. మై హోమ్ మంగళ:**

టాప్ లడ్డూ వేలాల జాబితాలో ప్రముఖ మై హోమ్ మంగళ అపార్ట్‌మెంట్స్ కూడా నిలిచింది. ఇక్కడి భక్తులు, నివాసితుల ఉత్సాహభరితంగా పోటీలో పాల్గొన్నారు. హోరాహోరీగా సాగిన పోటీలో గణేష్ ప్రసాదం 21.11 లక్షల మార్కును అందుకుంది.

# కొత్త తరానికి కొత్త విద్యా విధానం అవసరం: సద్గురు మధుసూదన్ సాయి

డైరెక్టర్ దగ్గుబాటి సురేశ్ బాబు అడిగిన ప్రశ్నలకు సద్గురు సమాధానమిచ్చారు. ఈ సందర్భంగా విద్యా రంగంలో సంస్కరణల ఆవశ్యకతను ఆయన నొక్కిచెప్పారు.

అమెరికా సహా అనేక అభివృద్ధి చెందిన దేశాల్లో దీర్ఘకాలిక కోర్సుల పట్ల విద్యార్థులు ఆసక్తి చూపడం లేదు. భారతదేశంలో విద్యార్థులు కళాశాలల్లో నేర్చుకుంటున్న దానికి, పారిశ్రామిక అవసరాలకు మధ్య చాలా వ్యత్యాసం ఉంది. ఈ అంశాలన్నింటినీ దృష్టిలో ఉంచుకుని విద్యా రంగంలో సంస్కరణలు తీసుకురావాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు.

విద్యాసంస్థలు ఎప్పటికీ వ్యాపార కేంద్రాలు కాకూడదు. చాలా పాఠశాలల్లో విలువల విద్య, నైతిక విద్య తరగతులే జరగడం లేదు. ఇలాంటి వాటిని 'టైమ్‌వేస్ట్'గా చాలా మంది తల్లిదండ్రులు భావిస్తున్నారు. నేటి జెన్-జీ లేదా జెన్-ఆల్ఫా తరాలు ఈ విధంగా తయారు కావడానికి నైతిక విద్య లోపించడం కూడా ఒక కారణమని ఆయన స్పష్టం చేశారు.

జెన్-జీపై ఉన్న అభ్యంతరాల గురించి అడిగిన ప్రశ్నకు బదులిస్తూ.. "ఈ తరం వారు మనకంటే వేగంగా నేర్చుకుంటారు, చాలా చురుకుగా ఉంటారు. పెద్దలు ఈ విషయాన్ని అంగీకరించాలి. అదేవిధంగా జెన్-జీ తరం యువత కూడా నిదానంగా జీవించడాన్ని అలవాటు చేసుకోవాలి" అని సద్గురు సూచించారు.

ముద్దేనహళ్లిలోని మధుసూదన్ సాయి వైద్య విజ్ఞాన, పరిశోధనా సంస్థలో పలు వైద్య పరిశోధనలు జరుగుతున్నాయి. వెల్‌నెస్-లాంజివిటీ విషయంలో నాలుగు విధానాల సమన్వయంతో కూడిన చికిత్సా పద్ధతిని రూపొందించాం, దానికి పేటెంట్ పొందేందుకు ప్రయత్నిస్తున్నాం. ప్రెసిషన్ మెడిసిన్, టార్గెటెడ్ మెడిసిన్, జీనోమిక్స్ తదితర అంశాలపై కూడా విస్తృతంగా కృషి చేస్తున్నామని ఆయన వివరించారు.

సిద్దిపేటలోని కొండపాకలో ఉన్న శ్రీ సత్యసాయి ప్రశాంతి నికేతనం క్యాంపస్‌లో 10వ తరగతి చదువుతున్న విద్యార్థిని భావన తన జీవిత అనుభవాన్ని పంచుకున్నారు. "మద్యానికి బానిసైన మా నాన్న, ఒకసారి నేను చనిపోయానని భావించి నా బట్టలనే అమ్మేశారు. నేను 8వ తరగతి పూర్తి చేసే వరకు ఎన్నో కష్టాలు పడ్డాను. ఇప్పుడు సద్గురు శ్రీ మధుసూదన్ సాయి నాకు అండగా గట్టిగా నిలబడ్డారు. నా కలలకు రెక్కలు తొడిగారు" అని ఆమె భావోద్వేగానికి గురయ్యారు.

లాయిడ్స్ టెక్నాలజీ సెంటర్ ఆపరేషన్స్ విభాగం అధిపతి రాజేష్ కె.ఎస్. ప్రస్తావన చేస్తూ.. కార్పొరేట్ కంపెనీల అధిపతులు గ్రామీణ ప్రాంతాలకు వెళ్లి అక్కడి వాస్తవ సమస్యలను గమనించి పరిష్కారాలను రూపొందించాలని సూచించారు. సత్యసాయి సంజీవని ఆసుపత్రుల సమూహానికి చెందిన ట్రస్ట్ ఆఫీసర్ సౌమ్య ఈ కార్యక్రమానికి వ్యాఖ్యాతగా వ్యవహరించారు. హైదరాబాద్‌లోని అమెరికా కాన్సులేట్‌కు చెందిన కాన్సల్ జనరల్ లోరా విలియమ్స్ సహా పలువురు ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో ఓపెన్ టాప్ డబుల్ డెక్కర్ బస్సులు..

మొదటిపేజీ తరువాయి

హెచ్ఎండీఏ వద్ద ప్రస్తుతం 6 ఎలక్ట్రిక్ డబుల్ డెక్కర్ బస్సులు ఉండగా.. వీటిని టూరిజం శాఖప రిధిలోకి తీసుకొచ్చే యోచనలో ఉన్నారు.

కొత్త ఓపెన్ టాప్ ఎలక్ట్రిక్ డబుల్ డెక్కర్ బస్సుల కోసం టూరిజం శాఖ బిడ్లను ఆహ్వానిస్తోంది. అర్హతల గల సంస్థలు దరఖాస్తు చేసుకోవాలని సూచించింది. అర్హత ఉన్న సంస్థలు బిడ్లను దాఖలు చేసిన తర్వాత పరిశీలించి తర్వాతి అడుగు వేయనుంది. గతంలో జూపార్క్‌కు వెళ్లేటప్పుడు డబుల్ డెక్కర్ బస్సులు కనిపించేవి. ఇప్పుడు నగరంలో పెద్దగా కనిపించడం లేదు. త్వరలో నగరంలో మళ్లీ డబుల్ డెక్కర్ బస్సులు కనువిందు చేయనున్నాయి. ఈ బస్సుల్లో అప్పర్ డెక్ మొత్తం పూర్తిగా ఓపెన్‌గా ఉంటాయి. పైన ఉండే కుర్చీలలో కూర్చొని నగరంలో పర్యాటక ప్రదేశాలను చూడవచ్చు. ఎటువంటి అద్దాలు అడ్డుగా ఉండకపోవడం వల్ల రోడ్ల వెంట కనిపించే చారిత్రక ప్రదేశాలు, భవనాలు, వారసత్వ కట్టడాలను చూడవచ్చు. ఈ నెల 27వ తేదీ నుంచి ఆరు బస్సులు అందుబాటులోకి రానున్నట్లు తెలుస్తోంది.

ఈ బస్సు లోయర్ డెక్‌లో ఏసీ సౌకర్యం ఉంటుంది. ఒకవేళ ఎండ తీవ్రత లేదా వర్షం పడుతున్నప్పుడు లోయర్ క్యాబిన్‌లోకి చేరుకోవచ్చు. దీని వల్ల ఎండ, వానలు వల్ల ప్రయాణికులకు ఇబ్బంది ఉండదు. ఈ బస్సుల్లో అత్యాధునిక సౌకర్యాలు అందుబాటులో ఉంటాయి. యూఎస్‌బీ ఛార్జింగ్, ఎల్ఈడీ లైటింగ్, సీసీటీవీ కెమెరాలు, జీపీఎస్ వంటి సౌకర్యాలు ఉంటాయి. ఇక పబ్లిక్ అడ్రస్ సిస్టమ్, మైక్రోఫోన్ వంటి ఫీచర్లు ఉంటాయి. వీటి ద్వారా ప్రజలకు సమాచారం అందిస్తారు. డబుల్ డెక్కర్ బస్సులను ట్యాంక్ బండ్, గొల్కొండ, హైటెక్ సిటీ వంటి మార్గాల్లో తిప్పనున్నారు. దీని వల్ల నగరానికి వచ్చే టూరిస్టులు ఒకే బస్సులో అన్ని టూరిస్ట్ ప్రాంతాలను చూడవచ్చు.

# ఈసారి లక్షా 24 వేల వినాయక విగ్రహాల ఏర్పాటు: డీజీపీ సీవీ ఆనంద్

మొదటిపేజీ తరువాయి

ఇవన్నీ పబ్లిక్ ప్లేస్‌లలో ఏర్పాటు చేసిన విగ్రహాల వివరాలు మాత్రమేనని స్పష్టం చేశారు.

గత ఏడాదితో పోలిస్తే ఈసారి సుమారు 8 వేల విగ్రహాలు అదనంగా ఏర్పాటు అయ్యాయని డీజీపీ తెలిపారు. గత పది రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా నిమజ్జన కార్యక్రమాలు కొనసాగుతున్నాయని, ఇప్పటివరకు 88 వేల విగ్రహాలు నిమజ్జనం పూర్తయినట్లు వెల్లడించారు. ఒక్కరోజులోనే 6 వేల 350 విగ్రహాలు నిమజ్జనం చేసినట్లు చెప్పారు. ఇంకా సుమారు 25 వేల 500 విగ్రహాలు నిమజ్జనం కావాల్సి ఉందన్నారు.

మరోవైపు హైదరాబాద్ లో నిమజ్జనం కోలాహలం కొనసాగుతోంది. సిటీ నలుమూలల నుంచి హుస్సేన్ సాగర్ వైపు విగ్రహాలు వస్తూనే ఉన్నాయి. నిమజ్జనోత్సవాలను చూసేందుకు రాత్రి సిటీ పబ్లిక్ భారీ ఎత్తున ట్యాంక్ బండ్ చేరుకున్నారు.

# ఆల్కహాల్ టెస్టులో విఫలం.. ఎయిరిండియా కో-పైలట్‌పై సస్పెన్షన్ వేటు

ఆల్కహాల్ పరీక్షలో విఫలమైన ఎయిరిండియా కో-పైలట్‌పై విమానయాన సంస్థ సస్పెన్షన్ వేటు వేసింది. జ్యూరిక్-దిల్లీ విమాన ప్రయాణానికి ముందు నిర్వహించిన ఆల్కహాల్ పరీక్షలో పాజిటివ్ రావడంతో ఈ చర్యలు తీసుకున్నట్లు తెలిపింది. కో-పైలట్ మద్యం సేవించినట్లు అనుమానించిన అధికారులు అతడికి ప్రాథమిక పరీక్షలు నిర్వహించారని, అందులో విఫలం కావడంతో టేకాఫ్‌కు ముందే అతడిని తప్పించామని వెల్లడించింది. మరుసటి రోజు సాధారణ ప్రయాణికుడిగా భారత్‌కు పంపించామని.. తుది నివేదిక వచ్చేవరకు అతడు సస్పెన్షన్‌లోనే ఉంటారని ఎయిరిండియా వెల్లడించింది. సెప్టెంబర్ 6న స్విట్జర్లాండ్‌లోని జ్యూరిక్ ఎయిర్‌పోర్టు నుంచి దిల్లీకి బయలుదేరేందుకు ఏఐ 151 విమానం సిద్ధం కాగా.. పైలట్ మద్యం సేవించినట్లు క్షేత్రస్థాయి సిబ్బంది అనుమానించారు.

# దేశవ్యాప్తంగా కాంగ్రెస్ ఆందోళనలు.. పలుచోట్ల జలఫిరంగుల ప్రయోగం



దిల్లీ: ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ పై ఇద్దరు ఎన్నికల కమిషనర్ల అభ్యంతరాల నేపథ్యంలో సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా ప్రతిపక్ష కాంగ్రెస్ దేశవ్యాప్తంగా పలుచోట్ల నిరసనలు చేపట్టింది. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఆ పార్టీ నేతలు నినాదాలు చేశారు. ఈ క్రమంలో దిల్లీలో నాటకీయ పరిణామాలు చోటుచేసుకున్నాయి. పలువురు కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు బారికేడ్లను తొలగించుకొని ఎన్నికల కమిషన్ కార్యాలయం వైపు దూసుకెళ్లారు. పోలీసులు వారిని అడ్డుకొని నిర్బంధించారు. ఈ క్రమంలో ఇరువర్గాల మధ్య తోపులాట చోటుచేసుకుంది. ప్రజాస్వామ్యం నాశనమవుతుంటే చూస్తూ కూర్చోబోమని దిల్లీ కాంగ్రెస్ అధ్యక్షుడు దేవేందర్ యాదవ్ అన్నారు.

**ప్రతిపక్షాలు ఎన్నికల్లో పోటీ చేయొద్దు..: అభిజీత్ దీప్కే**

అంతకుముందు సీఈసీ జ్ఞానేశ్‌కుమార్ రూపంలో ఉన్న మాస్కులను ధరించి.. యూత్ కాంగ్రెస్ నేతలు దిల్లీలో ఆందోళన చేపట్టారు. ఆందోళనల నేపథ్యంలో అస్సాం కాంగ్రెస్ అధ్యక్షుడు గౌరవ్ గొగోయ్‌ను పోలీసులు నిర్బంధించారు. బిహార్ రాజధాని పట్నా, చండీగఢ్‌లో ఉద్రిక్త పరిస్థితులు తలెత్తాయి. నిరసనకారులను అదుపు చేసేందుకు పోలీసులు జలఫిరంగులు ప్రయోగించారు. ఇదే తరహా ఆందోళనలు కోల్‌కతా, జమ్మూ తదితర ప్రాంతాల్లోనూ జరిగాయి.

# నా కొడుకుని ఉరితీయండి!.. అత్యాచార కేసు నిందితుడి తల్లి



మహారాష్ట్రలో ఓ వివాహితను బెదిరించి అత్యాచారం చేసిన కేసులో నిందితుడిగా ఉన్న కానిస్టేబుల్‌ను ఉన్నతాధికారులు విధుల నుంచి తొలగించారు. ఈ విషయంపై నిందితుడి తల్లి మీడియాతో మాట్లాడుతూ.. తన కుమారుడు గతంలో అనేక మంది మహిళలను ఇలాగే వేధించాడని ఆరోపించారు. అతడికి మరణశిక్ష వేయాలని డిమాండ్ చేశారు. ఆస్తులను అక్రమంగా స్వాధీనం చేసుకొని తననూ వేధిస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఠాణే జిల్లా భీవండిలో సెప్టెంబర్ 13న ఓ వివాహితపై సామూహిక అత్యాచార ఘటన సంచలనం సృష్టించింది. ఈ కేసులో కానిస్టేబుల్ శైలేష్ పాటిల్, మాజీ ఎమ్మెల్యే నరేంద్ర పవార్‌లు నిందితులుగా ఉన్నారు. బాధితురాలి నుదుటపై తుపాకీ పెట్టి బెదిరించి, మద్యం తాగించి అత్యాచారానికి పాల్పడినట్లు ఆరోపణలున్నాయి. ఈ కేసును ఇటీవల విచారించిన స్థానిక న్యాయస్థానం.. మాజీ ఎమ్మెల్యేకు ముందస్తు బెయిల్ ఇచ్చేందుకు నిరాకరించింది. సహ నిందితుడిగా ఉన్న శైలేష్‌ను అధికారులు ఇప్పటికే విధుల నుంచి తొలగించారు. కేవలం భీవండి కేసు కాకుండా.. తన కుమారుడు గతంలో అనేక మంది మహిళలను ఇలాగే బెదిరించాడని తల్లి సులోచన పాటిల్ అన్నారు. ఓ సీనియర్ ఐపీఎస్ అధికారిని కాపాడేందుకు నెపాన్ని తనపై వేసుకొని జైలుకు కూడా వెళ్లాడని తెలిపారు. ఆర్థర్ జైల్లో ఉన్నప్పుడు కరడుగట్టిన నేరస్థులతో అతడికి పరిచయం పెరిగిందని, అప్పటినుంచి నేర చరిత్ర మొదలైందని ఆమె వివరించారు. శైలేష్ తనను తుపాకీతో బెదిరించి ఆస్తులన్నీ స్వాధీనం చేసుకున్నాడని ఆరోపించారు. ఎన్నో హేయమైన ఘటనలకు పాల్పడిన తన కుమారుడిని ఉరితీయాలని, తన ఆస్తులను ఇప్పించాలని ఉన్నతాధికారులకు సులోచన విజ్ఞప్తి చేశారు.

# అమృత్ 2.0 పనులను వేగవంతం చేయాలి,

**•మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య,**

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 25, 2026:

ప్రజలకు నిరంతరం శుద్ధమైన త్రాగునీటిని అందించే లక్ష్యంతో చేపట్టిన అమృత్ 2.0 పథకం పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. శుక్రవారం మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కొనసాగుతున్న అమృత్ 2.0 పథకంలో భాగంగా నస్పూర్‌లోని ఆర్‌కే-6 వద్ద నిర్మిస్తున్న 1 వేయి కిలోలీటర్ల సామర్థ్యం గల ఎలివేటెడ్ లెవల్ సర్వీస్ రిజర్వాయర్, హౌసింగ్ బోర్డు కాలనీలో నిర్మిస్తున్న 1 వేయి 500 కిలోలీటర్ల సామర్థ్యం గల ఈ.ఎల్.ఎస్.ఆర్. నిర్మాణ పనులను ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ



సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, మాట్లాడుతూ పనులను నిర్దేశిత ప్రమాణాలు, నాణ్యతతో పాటు వేగవంతంగా పూర్తి చేయాలని తెలిపారు. పనులలో జాప్యం లేకుండా అదనపు కార్మికులను సమీకరించి, శ్రామిక బలాన్ని పెంచి త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. అమృత్ 2.0 పథకం క్రింద చేపట్టిన పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేసి ప్రజలకు మెరుగైన త్రాగునీటి సౌకర్యాలు అందుబాటులోకి తీసుకురావాలని తెలిపారు. అనంతరం నస్పూర్ లోని సమీకృత జిల్లా కార్యాలయాల భావన సముదాయంలో గల జిల్లా అదనపు కలెక్టర్ ఛాంబర్ లో అధికారులు, ఎల్.పి.జి. డీలర్లతో సమీక్ష సమావేశం



నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాలకు ఎల్.పి.జి. గ్యాస్ సిలిండర్ల సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్యాస్ సరఫరాలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో వ్యవహరించాలని సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన కార్యాచరణ ప్రకారం వినియోగదారుల ఈ-కెవైసి ప్రక్రియను పూర్తి చేయాలని, నిర్ణీత గడువులోగా ప్రక్రియ పూర్తి చేసేలా వినియోగదారులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు.

జన సముద్రం ప్రతినిది శ్రీనివాస్.

భారతీయ జనతా పార్టీ తలకొండపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ గారి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షుడు నీలకంఠం పాండు. అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని దీనదయాళ్ చిత్రపటాము దగ్గర నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ గారు ప్రవచించిన 'అంత్యోదయ' మరియు 'ఏకాత్మ మానవతావాద' సిద్ధాంతాలు నేటి సమాజానికి ఎంతో ఆదర్శవంతమని కొనియాడారు. సమాజంలో అట్టడుగున ఉన్న చివరి వ్యక్తి అభివృద్ధి చెందే వరకు కృషి చేయడమే నిజమైన ప్రజాసేవ అని, ప్రతి ఒక్కరూ ఆ మహనీయుని ఆశయ సాధన దిశగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.



ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పెరుమాళ్ళ రాజు,మాజీ ఉప సర్పంచ్ బిజెవైయం నాయకులు పద్మ అనిల్ ముదిరాజ్, బండి యాదయ్య,బొల్లా శ్రీను, సిధాయ్య,డ్రా" ప్రసాద్,తిరుమని గణేష్ గౌడ్, ఈసరి బాలకృష్ణ, కటుమల విజయ్ కుమార్, ఇస్లావత్ వెంకటేష్ నాయక్, కృష్ణ, మహేందర్, సురేష్, పరమేష్, రాము, కుమార్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# పౌష్టికాహారంతోనే గర్భిణీలకు సంపూర్ణ ఆరోగ్యం

**-తృణధాన్యాలతో రక్తహీనతకు చెక్...**

**-గర్భిణీ మహిళలకు సామూహిక సీమంతాలు**

జనసముద్రం న్యూస్, కోహెడ సెప్టెంబర్ 25:(కోహెడ ప్రసాదరావు)

పౌష్టికాహారంతోనే గర్భిణీ, బాలింతలు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని, ఐసీడీఎస్ శనిగరం సెక్టార్ సూపర్‌వైజర్ సాయి భవాని అన్నారు. సిద్దిపేట జిల్లా కోహెడ మండలంలోని వింజపల్లి గ్రామ అంగన్వాడీ కేంద్రంలో పోషకాహార మాసోత్సవాల కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన సూపర్‌వైజర్ సాయి భవాని మాట్లాడుతూ,

కిషోర బాలికలు ఎదిగే వయస్సులో శరీరంలో వచ్చే మార్పులకు అనుగుణంగా తృణధాన్యాలైన రాగి,



సజ్జలు, జొన్నలు, గోధుమలు, సోయాబీన్, చిక్కుడుకాయలు, కాయగూరలు, ఆకుకూరలు, పాలు, గుడ్డు వంటి పోషకాలు కలిగిన ఆహారం తీసుకోవాలని, తద్వారా సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారన్నారు.

గర్భిణీ మహిళలకు బిడ్డ ఎదుగుదల ఆరోగ్యవంతంగా ఉంటుందని, తద్వారా సాధారణ కాన్పు అవుతుందని సూచించారు. ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా ఒక పూట సంపూర్ణ పౌష్టికాహారం అందిస్తూ మహిళలను పోషక లోపం నుంచి విముక్తం చేసి ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దే విధంగా కృషి చేస్తోందన్నారు. చిన్నారులకు బాలామృతం అందజేసి ఆరోగ్యవంతమైన ఎదుగుదల కలిగేలా కృషి చేస్తోందన్నారు.

గర్భిణీ స్త్రీలకు '1000 గోల్డెన్ డేస్' గురించి అవగాహన కల్పించారు.

గర్భిణీ మహిళకు సీమంతం

పోషకాహార మాసోత్సవ కార్యక్రమానికి హాజరైన గర్భిణీ మహిళకు గ్రామ సర్పంచ్ అన్నాడి శ్రీజ జీవన్ రెడ్డి, వార్డ్ మెంబర్స్, అంగన్వాడీ టీచర్లతో కలిసి కార్యక్రమానికి కావాల్సిన పూలు, పండ్లు, చీరలు, గాజులు ఇచ్చి సాంప్రదాయబద్ధంగా సీమంతం చేశారు.

ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, గర్భిణీలు, బాలింతలు, తల్లులు, కిషోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.

# మేడారం ప్రాంతం లో 30 పడకల హాస్పిటల్ మంజూరు చేసిన మంత్రి గారికి ప్రత్యేక ధన్యవాదములు

జన సముద్రం న్యూస్ మేడారం సెప్టెంబర్ 25.0

**ఏ.ఊరట్టం జీపీ కొత్తూరు లో ఏర్పాటు చేసే అవకాశం ఉంది**

**ఏ సీతక్క యువసేన అధ్యక్షులు చెర్ప రవీందర్**

మేడారం ప్రాంతం కు 30 పడకల హాస్పిటల్ మంజూరు చేసిన పంచాయతీ రాజ్ మంత్రి సీతక్క గారికి మేడారం చుట్టూ ప్రక్కల 18 గ్రామాల ప్రజలందరి తరుపున ప్రత్యేక ధన్యవాదములు అని సీతక్క యువసేన జిల్లా అధ్యక్షులు చెర్ప రవీందర్ అన్నారు.మేడారం ప్రాంతం లో హాస్పిటల్ కావాలి అని మేము 2024 ఆగస్టు 4 వ తారీకు న మొదటి సారి మంత్రి సీతక్క గారి దృష్టి కి తీసుకెళ్లి దరఖాస్తు ఇవ్వడం జరిగింది అని హాస్పిటల్ ఏర్పాటు చేసినట్లు అయితే మేడారం పరిసరాల్లో ఉన్న ఊరట్టం, రెడ్డి గూడెం, కొండయి, మల్యాల, కామరాం,ఊరట్టం,



కన్నెపల్లి,కొత్తూరు,కాల్వపల్లి.సింగారం, నార్లపూర్, బసగూడెం, వెంగ్లాపూర్, ఎల్బాక, పడిగాపూర్, ముత్తాపూర్, ప్రాజెక్టు నగర్, బయక్కపేట మొదలగు గ్రామాలలోని ప్రజలకు మెరుగైన వైద్యం అంది జీవన్ ప్రమాణం పెరుగుతుంది అని అన్నారు కాబట్టి మా మేడారం ప్రాంతం ప్రజలందరి తరుపున మరొకసారి ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతున్నాం..

# అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలి,

**•మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 25, 2026:

మున్సిపల్ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలో మున్సిపల్ కమిషనర్ రమేష్ తో కలిసి అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ మున్సిపాలిటీల అభివృద్ధిలో భాగంగా ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని ఈ క్రమంలో మున్సిపల్ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. అంతర్గత రహదారులు, మురుగు కాలువలు, ఇతర అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని తెలిపారు. పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రతిరోజు తడి చెత్త, పొడి చెత్త లను సేకరించి డంపింగ్ యార్డ్ కు తరలించాలని, నీటి నిల్వలు లేకుండా నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. బెల్లంపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ మనోజ్ తో కలిసి బెల్లంపల్లి నియోజకవర్గ పరిధిలోని మండలాల తహసిల్దార్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు.



ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో మ్యాపింగ్ కాని, అనమలిస్ జాబితాలో గల ఓటర్లకు నోటీసులు జారీ చేసి హియరింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని తెలిపారు. భూ సమస్యల పరిష్కారం లో భాగంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రీ సర్వే ప్రక్రియలో గ్రామ నక్షాలు, వివిధ రకాల భూముల గుర్తింపు ప్రక్రియ వేగవంతం చేయాలని తెలిపారు. సాదా బైనమా, భూభారతి, రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను రికార్డులతో సరిచూసి క్షేత్రస్థాయిలో పరిశీలించి నిబంధనల ప్రకారం త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన 22 ఎ ప్రక్రియను జిల్లాలో పకడ్బందీగా అమలు చేయాలని తెలిపారు. అనంతరం కాసిపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహిస్తున్న ఎస్ ఐ ఆర్ 2026 హియరింగ్ ప్రక్రియ నిర్వహణ తీరును పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వార్డులు, మందుల నిల్వలు, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. సీజనల్ వ్యాధులకు సంబంధించి ఆసుపత్రికి వచ్చే



ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి వైద్య సేవలు అందించాలని, అంటు వ్యాధులు ప్రబలకుండా పాటించవలసిన జాగ్రత్తలను ప్రజలకు వివరించాలని తెలిపారు. ఆసుపత్రి పరిసరాలలో పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని, వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటిస్తూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. మండల తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి రీ సర్వే, భూభారతి, రెవెన్యూ సదస్సుల దరఖాస్తుల పరిష్కారం అంశాలపై సమీక్షించి అధికారులకు పలు సూచనలు చేశారు.

జిల్లా కేంద్రంలోని హమాలివాడ ప్రాంతంలో వానర సేవా సమితి ఆధ్వర్యంలో శ్రీ భక్తాంజనేయ సాయి గణేష్ మండలి ద్వారా ఏర్పాటుచేసిన వినాయకుని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గంగమ్మ ఒడిలోకి గణపయ్యను చేర్చుతున్న లక్ష్మమ్మ...

(జనసముద్రం న్యూస్)జగిత్యాల జిల్లా

జగిత్యాల పట్టణంలో గత మూడు రోజులుగా భారీ వర్షాలను సైతం లెక్కచేయకుండా గణేష్ నిమజ్జోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి .. ఈరోజు శుక్రవారం సాక్షాత్తు లక్ష్మీదేవి తన స్వహస్తాలతో ఆ విగ్నేశ్వరుని ఆ గంగమ్మ చెంతకు చేర్చడానికి తరలివస్తున్నట్టుగా ఉంది.. అత్యంత భక్తిశ్రద్ధలతో గణపయ్యను నవరాత్రులు కొలిచి ధూప దీప నైవేద్యాలు సమర్పించిన భక్తులు ఎంతో కోలాహలం గా ఆ గణనాధుని పూజిస్తూ ఊరేగిస్తూ నిమజ్జనం చేస్తున్నారు.. అయితే శుక్రవారం రోజున ఒక బాలిక తన స్వ హస్తాలతో ఆ గణపయ్యను తీసుకువచ్చి గంగమ్మ ఒడిలో నిమజ్జనం చేయడానికి అన్న ముందు కూడా ఎంతో భక్తి శ్రద్ధలతో పూజిస్తూ.. వెళ్లిరా గణపయ్య...!

వెళ్ళిరావయ్య ...!వచ్చే ఏడాది మళ్లీ రావయ్యా అంటూ విగ్నేశ్వరునికి వీడుకోలు పలుకుతు చెరువులో నిమజ్జనం చేస్తున్న దృశ్యం చూడడానికి అక్కడ ఉన్న




భక్తులకు రెండు కళ్ళు సరిపోలేదు అంటే నమ్మగలరా బోలో విఘ్నేశ్వర్ మహారాజ్ కి అంటూ భక్తితో సాగనంపుతున్న జగిత్యాల జనాలు..

# మోరపల్లి గంగమ్మతల్లి గుడి నిర్మాణానికి రూ.30,111 విరాళం

(జనసముద్రం న్యూస్) జగిత్యాల జిల్లా

మోరపల్లి: గ్రామంలో గంగమ్మతల్లి ఆలయ నిర్మాణ కార్యక్రమంలో భాగంగా శివుని విగ్రహ ప్రతిష్ఠాపనకు అవసరమైన సహాయంలో భాగంగా మోరపల్లి గ్రామ హిందూ సేన యూత్ ఆధ్వర్యంలో ముదిరాజ్ సంఘ సభ్యులకు రూ.30,111/- (అక్షరాల ముప్పై వేల ఒక వంద పదకొండు రూపాయలు) చందా రూపంలో అందజేశారు.



ఈ సందర్భంగా హిందూ సేన యూత్ సభ్యులు మాట్లాడుతూ, గ్రామంలో ఆధ్యాత్మికత, ఐక్యత, భక్తి భావాలను పెంపొందించే కార్యక్రమాలకు తమ వంతు సహకారం ఎల్లప్పుడూ అందిస్తామని తెలిపారు. గంగమ్మతల్లి ఆలయ నిర్మాణం విజయవంతంగా పూర్తికావాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో పత్తిరెడ్డి మహిపాల్ రెడ్డి, హిందూ సేన యూత్ సభ్యులు, ముదిరాజ్ సంఘ సభ్యులు, నాయకులు, గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి ప్రెస్ క్లబ్‌లో ఘనంగా చీటి శ్రీనివాస్ రావు జన్మదిన వేడుకలు





కోరుట్ల నియోజకవర్గం జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 25 మెట్ పల్లి, (ప్రతినిధి):

తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ( టీ.యూ.డబ్ల్యూ.జే - ఐ.జే.యు) జగిత్యాల జిల్లా అధ్యక్షులు, మన తెలంగాణ దినపత్రిక జగిత్యాల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ చీటి శ్రీనివాస్ రావు జన్మదిన వేడుకలు మెట్ పల్లి ప్రెస్ క్లబ్ కార్యాలయంలో శుక్రవారము ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మెట్ పల్లి ప్రెస్ క్లబ్ సభ్యులు విచ్చేసిన తోటి పాత్రికేయులు, మిత్రులు, శ్రేయోభిలాషులు శ్రీనివాస్ రావును ఘనంగా సత్కరించి, శాలువాలు కప్పి శుభాకాంక్షలు తెలిపారు. కేక్ కట్ చేసి అందరికీ పంచి తమ ఆనందాన్ని పంచుకున్నారు. పాత్రికేయ వృత్తిలో నిత్యం ప్రజా సమస్యలపై గళం ఎత్తుతూ, జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ కోసం అంకితభావంతో పనిచేస్తున్న శ్రీనివాస్ రావు మరిన్ని పుట్టినరోజులు జరుపుకోవాలని, భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలోఅధ్యక్షులు డాక్టర్ బూరం సంజీవ్, ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అజీమ్, ఉపాధ్యక్షులు జంగం విజయ్, అఫ్రోజ్ , జిల్లా కార్యవర్గ సభ్యులు సాజిద్ పాషా, బాసెట్టి హరీష్, గౌరవ సలహాదారులు దాసం కిషన్ , క్యాషియర్ మక్సూద్, జాయింట్ సెక్రెటరీ పింజరి శివ కుమార్, పుంద్ర శశికాంత్ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎండి సమీయుద్దీన్, కార్యవర్గ సభ్యులు పొనగాని మహేందర్, కుర్ర రాజేందర్ ,యానం రాకేష్ ,రఫీ ఉల్లా, సోహెల్ , హైమద్, ముత్యాల రమేష్ ,బొల్లం రాజు,మాజీ అధ్యక్షుడు ఆగ సురేష్ సభ్యులు ఆదిల్ పాషా, రమణ, శశి కుమారు, అమ్ముల ప్రవీణ్, సమీర్ అలీ , తెలుకంటి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు

# పాఠశాల ఆవరణలో మొక్కలు నాటిన లయన్స్ క్లబ్ ప్రతినిధులు

జనసముద్రం న్యూస్ కోహెడ సెప్టెంబర్ 25: ( కోహెడ ప్రసాదరావు)

సిద్దిపేట జిల్లా కోహెడ మండల కేంద్రంలోని లు ప్రాథమిక పాఠశాలలో లయన్స్ క్లబ్ ప్రతినిధులు శుక్రవారం మొక్కలు నాటారు. 320 జి గవర్నర్ లయన్ మోర బద్రిశం పిలుపు మేరకు (ఎన్విరాన్మెంట్ సర్వీసు వీక్) లో భాగంగా లయన్స్ క్లబ్ ఆఫ్ కోహెడ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ కాలనీలోని ప్రాథమిక పాఠశాల కోహెడ ఆవరణలో మొక్కలను నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కోహెడ అధ్యక్షులు లయన్ కందారపు




ప్రసాద్, కార్యదర్శి లయన్ తూటి చంద్రారెడ్డి, కోశాధికారి లయన్ జాలిగం రాజు, పాస్ట్ జోన్ చైర్ పర్సన్ లయన్ పొన్నాల లక్ష్మణ్, పాస్ట్ ప్రెసిడెంట్ లయన్ గంగం సంతోష్ రెడ్డి, లయన్ సభ్యులు లయన్ రామంచ రామచంద్రారెడ్డి, మరియు పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వడ్డీ వ్యాపారానికి అడ్డుకట్ట లేదా...?

**జన సముద్రం న్యూస్, పినపాక నియోజకవర్గం ప్రతినిధి, సెప్టెంబర్ 25.**

**●ఈఎంఐ ఆలస్యమైతే ఇంటిముందు హడావుడి.**

**●మహిళలకు ఫోన్లు కుటుంబ సభ్యులకు బెదిరింపులు.**

పినపాక మండల వ్యాప్తంగా ప్రవేట్ ఫైనాన్సర్స్, ఆటో ఫైనాన్సర్స్ ఆగడాలు రోజురోజుకిమితిమీరిపోతున్నాయి. ప్రజల అవసరాలను ఇబ్బందులను ఆసరాగా చేసుకుని, నేనున్నానంటూ ముందుకు వచ్చే ఈ ఫైనాన్స్ ముందుగా లోన్లు ఇవ్వటం ఆ తర్వాత ప్రజల రక్తాన్ని పీల్చి పిప్పి చేయడం నిత్యం పరిపాటిగా మారిపోయింది. రుణం తీసుకునే బాధితులకు ఇచ్చే సమయంలో ఒకలాగా వ్యవహరించడం, ఈఎంఐలు కట్టడంలో ఆలస్యమైతే మరోలాగా వ్యవహరిస్తూ ఫైనాన్స్ వ్యాపారస్తులు ప్రజలకు చుక్కలు చూపిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఒక నెల రెండు నెలలు వాయిదాలు చెల్లించలేని పరిస్థితిలో ఉన్న బాధితుడు ఇంటి ముందుకు వచ్చి హడావుడి చేయటం బెదిరింపులకు పాల్పడుతున్నట్లు ఆరోపణ వినిపిస్తున్నాయి. నేరుగా ద్విచక్ర వాహనాలపై తిరుగుతూ వాయిదాలు చెల్లించని వారి ఇంటికి వచ్చి బెదిరించడం, మహిళలకు ఫోన్లు చేసి ఇబ్బందులకు గురి చేయటం రకరకాల ఆకృత్యాలకు మణుగూరు పట్టణం నిలయంగా మారిపోయింది.

**- వసూళ్ల పేరుతో వేధింపులు:**

రుణం తీసుకున్న వ్యక్తి నుంచి బకాయిలను వసూలు చేసుకునే హక్కు రుణదాతకు ఉన్నప్పటికీ. అందుకు చట్టబద్ధమైన విధానాలను అనుసరించాల్సి ఉంటుంది. ఇది ఆర్.బి.ఐ పరిధిలో బ్యాంకులు నిబంధనలు పాటించడం లేదు. వసూళ్ల పేరుతో ఇష్టానుసారంగా వ్యవహరించడం, ఎన్ బి ఎఫ్ సి లు రుణ వసూలులో నియమ నిబంధనలు పాటించకుండా వ్యవహరించడం. ఈఎంఐలు ఆలస్యమైన వారి కుటుంబ సభ్యులను బెదిరించడం లాంటి ఆకృత్య చర్యలు పాల్పడుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. సెల్ ఫోన్ల ద్వారా ఇంట్లో ఉండే మహిళలను




బెదిరించడం రకరకాలు వేధింపులకు పాల్పడడం బహిరంగంగానే అవమానించడం లాంటి చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**- అనుమతిలేని ఫైనాన్సర్ చేతిలో నలిగిపోతున్న సామాన్యులు :**

పినపాకలో చుట్టుపక్కల ప్రాంతాల్లో అనుమతి లేని ఫైనాన్సర్స్ పుట్టగొడుగుల్లాగా పెరిగిపోయారు. వీరికి ఒక నియమం నిబద్ధత చట్టం పరిధిలో న్యాయ సూత్రాలు అటువంటి ఏమీ పాటించరు. ఈ ప్రతి ఫైనాన్స్ కి ఏదో ఒకటి కుటుంబ సభ్యుల పేరుతో కరపత్రాలు వేసుకుని వీధి వీధి తిరుగుతూ ప్రజలను వేపు కొని తింటున్నట్లు ఆరోపణ వినిపిస్తున్నాయి. వీరికి ఎటువంటి అనుమతులు ఉండవు ఫైనాన్సర్ బిజినెస్ లైసెన్సులు ఉండవు, ఆర్.బి.ఐ బ్యాంకు రూల్స్ ను పాటించరు. ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ ప్రజల రక్తాన్ని పీల్చి పిప్పి చేస్తున్నారు. రుణ ఇచ్చేముందు వడ్డీ రేటు ఇతర చార్జీలు ఈఎంఐలు ఆలస్యం రుసుములు, రుణ నిబంధనలు వంటివి బాధితులకు ముందే తెలియజేయాలని ఆర్బిఐ స్పష్టమైన ఆదేశాలు ఉన్నాయి. ఆర్బిఐ మార్గదర్శకాలు ప్రకారం నియంత్రత ఎన్బిఎఫ్సీలు రుణ నిబంధనలను రుణ గ్రహీతకు అర్థమయ్యే భాషలో స్పష్టంగా ముందుగానే తెలియజేయాల్సిన అవసరం ఉంది. కానీ ఇటువంటి నిబంధనలు ఏమిపాటించరు వాళ్లకి సొంత చట్టాలు సొంత రూల్స్ ను పాటిస్తూ వడ్డీ, చక్ర వడ్డీలు పేరుతో బాధితులను ముక్కు పిండి వసూలు చేయడం వాళ్ల ప్రధాన కర్తవ్యం.

**- ఆటో ఫైనాన్సర్స్ ఆగడాలు:**

పినపాకలో నిరుద్యోగ యువతకు ఆటోలు కొనుక్కునే పేరుతో ఆటో ఫైనాన్సర్ ఆగడాలు మితిమీరిపోతున్నాయి. ఏద ఒక సంస్థ పేరుతో వారి రకరకాలుగా పేర్లు సృష్టించుకుని ఎటువంటి అనుమతులు లేకుండా అడ్డగోలుగా వ్యవహరించడం వీరి ప్రధాన ధ్యేయం.రిజిస్ట్రేషన్ లైసెన్సు, రుణ ఒప్పందాలు, వడ్డీ రేట్లు వసూలు విధానం ఈ ఫైనాన్స్ లో నిబంధనలు పాటించరు. వీరు ఆగడాలతో సామాన్యుల జీవితాలు అతలాకుతమైపోతున్నాయి. ముఖ్యంగా అత్యవసర సమయాల్లో డబ్బు కోసం ఆశ్రయించే అమాయకులను వీళ్ల టార్గెట్ చేస్తూ, ఆన్లైన్ చేస్తున్నామని చెప్పి దారుణమైన మోసాలకు పాల్పడుతున్నారు.

**-చక్రవడ్డీల మాయాజాలం మీటర్ వడ్డీల దందా:**

ప్రైవేట్ ఫైనాన్సర్స్, ఆటో ఫైనాన్స్ చక్రవడ్డీల మాయాజాలం, మీటర్ వడ్డీల దందాతో సామాన్యుడు గుండెలు గుబేల్ మంటున్నాయి. బ్యాంకు వడ్డీలు కంటే భిన్నంగా నెలకు 10 శాతం నుండి 30% వరకు వడ్డీలు వసూలు చేస్తూ ప్రజల రక్తాన్ని పీల్చి పిప్పి చేస్తారు. ఇందులో ముఖ్యంగా కటింగ్ పేరుతో భారీ దోపిడీకి పాల్పడుతూ లక్ష రూపాయలు రుణం ఇస్తే, ముందే వడ్డీ పేరిట 20 వేలు కట్ చేసుకుని బాధితుడు చేతిలో 80, వేలు మాత్రమే పెడతారు. కానీ కాగితాలపై మాత్రం పూర్తి మొత్తానికి సంతకాలు తీసుకుంటారు, అవసరం అయితే ఖాళీ చెక్కులు తీసుకోవడం లాంటి ఆకృత్యాలకు పాల్పడుతున్నారు. మరికొందరు దగ్గర రిజిస్ట్రేషన్ ఫీజులని కాగితాల ఖర్చులను మరో ఐదు వేలు ముక్కుపిండి వెంటనే వసూలు చేస్తారు. అప్పిచ్చే ముందే ఫైనాన్సర్స్ బాధితుల నుండి కాళీ ప్రామిసరీ నోట్లు, సంతకం చేసి తెల్లగాయితాలు మరియు కాళీ చెక్కులను గ్యారెంటీగా తీసుకుంటారు. సకాలంలో డబ్బు కట్ట లేకపోతే ఈ ఖాళీ పత్రాలను ఉపయోగించి కోట్లు చుట్టూ తిప్పుతామని బెదిరింపులు పాల్పడుతూ ఉంటారు. ఇళ్ల స్థలాలు బంగారం వంటి విలువైన ఆస్తులను తక్కువ ధరలకే తమ పేరు అగ్రిమెంట్ రాయించుకోవడం. ఇటువంటి అనుమతు లేని ఫైనాన్సర్స్ పినపాకలో చాపకింద నీరుల వ్యవహరిస్తూ సామాన్యుడను పీల్చి పిప్పి చేస్తున్నారు. అయినా పట్టించుకునే నాధుడే లేరు ఉన్న తమకేమీ పట్టినట్టు వివరిస్తూ ఉండటంతో ప్రైవేట్బు ఫైనాన్స్ ఆగడాలు శ్రుతిమించి పాకాన పడుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈ ప్రైవేటు ఫైనాన్స్ పై ఉక్కు పాదం మోపాల్సిన అవసరం ఉందని ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.

# పెద్దవాగు వరద పరిస్థితిని పరిశీలించిన తహసీల్దార్ శ్రీనివాస రెడ్డి.

**జన సముద్రం న్యూస్, పినపాక నియోజకవర్గం ప్రతినిధి, సెప్టెంబర్ 25.**

గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో మండలంలోని బయ్యారం సమీపంలో ఉన్న పెద్దవాగు వరద ఉధృతిని పినపాక తహసీల్దార్ శ్రీనివాస రెడ్డి శుక్రవారం క్షేత్రస్థాయిలో సందర్శించి పరిశీలించారు. రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్యాంసుందర్ తో కలిసి ఆయన వాగులోకి వస్తున్న నీటి ప్రవాహాన్ని, ముంపు ముప్పు ఉన్న ప్రాంతాలను పరిశీలించి, అధికారుల నుంచి వివరాలు సేకరించారు.ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ... వర్షాల



కారణంగా స్థానిక ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపడుతున్నామని తెలిపారు. రెవెన్యూ, ఇతర శాఖల అధికారులతో పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నామని, అత్యవసర సమయాల్లో సహాయం అందించేందుకు యంత్రాంగం సిద్ధంగా ఉందన్నారు. వర్షాలు, వరదల నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలు వాగు పరివాహక ప్రాంతాల నివాసితులు అత్యంత అప్రమత్తంగా ఉండాలి.వాగులు, వంకలు పొంగిపొర్లుతున్న సమయంలో వాటిని దాటేందుకు ప్రయత్నించరాదు పిల్లలు, పశువుల కాపరులు వాగుల వైపు వెళ్లకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. ఏవైనా అత్యవసర పరిస్థితులు తలెత్తితే వెంటనే స్థానిక రెవెన్యూ అధికారులకు లేదా మండల పరిషత్ కార్యాలయానికి సమాచారం అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్తో పాటు రెవెన్యూ సిబ్బంది, స్థానిక గ్రామస్తులు పాల్గొన్నారు.

# పటేల్‌నగర్‌లో బెల్ట్‌షాప్ వివాదం..

**●జీహెచ్ఎంసీ కార్మికుడిపై దాడి ఆరోపణలు**

**మల్కాజిగిరి, 25 సెప్టెంబర్ ( జనసముద్రం న్యూస్):**

గణేష్ నిమజ్జనం సందర్భంగా వైన్ షాపులు మూసివేసిన సమయంలో పటేల్‌నగర్‌లో బెల్ట్‌షాప్ వద్ద అక్రమంగా మద్యం విక్రయించేందుకు ప్రయత్నించారనే ఆరోపణలు స్థానికంగా కలకలం రేపుతున్నాయి.

బెల్ట్‌షాప్ వద్దకు ఆటోలో మద్యం తీసుకొచ్చి డంప్ చేస్తున్న సమయంలో కాలనీలోకి వెళ్లే మార్గంలో వాహనాలు అడ్డంగా ఉండటంతో దారి ఇవ్వాలని కోరిన జీహెచ్ఎంసీ కార్మికుడు శ్రీధర్‌పై దాడి జరిగినట్లు ఆయన కుటుంబ సభ్యులు ఆరోపించారు.




నిర్వాహకులు, వారి కుటుంబ సభ్యులు కలిసి కర్రలు, పిడిగుద్దులతో దాడి చేశారని వారు పేర్కొన్నారు. అదే సమయంలో దళితులను దుర్భాషలాడినట్లు కూడా బాధిత కుటుంబ సభ్యులు ఆరోపించారు. ఘటనకు సంబంధించిన దృశ్యాలు సీసీ కెమెరాల్లో నమోదై ఉన్నాయని, వాటిని పరిశీలించి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని వారు కోరుతున్నారు.

బెల్ట్‌షాప్ కారణంగా కాలనీలో మహిళలు, స్థానికులకు భద్రతపై ఆందోళన నెలకొంటోందని స్థానికులు చెబుతున్నారు. అక్రమ మద్యం విక్రయాలను ప్రశ్నించిన వారిని బెదిరిస్తున్నారని బాధితులు ఆరోపించారు. ఇలాంటి ఘటనలు గతంలోనూ జరిగాయని, అయినప్పటికీ సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు విమర్శిస్తున్నారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ చేపట్టి సీసీ కెమెరా దృశ్యాలను పరిశీలించాలని బాధితులు కోరారు. దాడికి పాల్పడ్డారని ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు అక్రమ మద్యం విక్రయాలపై కూడా అధికారులు దృష్టి సారించాలని బాధితులు, దళిత సంఘాల నాయకులు డిమాండ్ చేశారు.

# గూడు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా భరోసా

**వెల్దండ,సెప్టెంబర్,26(జనసముద్రం న్యూస్)**

ప్రజా ప్రభుత్వంలోనే నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు కట్టిస్తున్నామని వెల్దండ గ్రామ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్, డీసీసీ ఉపాధ్యక్షులు యెన్నం భూపతి రెడ్డి అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ లో భాగంగా మండల కేంద్రంలోని కదమంచి సత్యమ్మ కు మంజూరైన ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి శు



క్రవారం భూమి పూజ చేసి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రత్యేక చొరవతో మంజూరు చేయిస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎర్ర శ్రీనివాస్, కార్యదర్శి గిరి గౌడ్, వార్డు సభ్యులు పిల్లి దేవేందర్, పసునోజు వాణి పురుషోత్తం,మారేపల్లి మంజుల శ్రీను,నాయకులు క్యాసరపు వెంకటయ్య, బయ్య మల్లయ్య, ఎండి రషీద్, కొయ్యల పుల్లయ్య, తిరుపతి రెడ్డి ,ఎండి హమీద్ , పుట్ట యాదయ్య,తుంగ శ్రీను ,మట్ట మల్లేష్ , సాంబ, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## గౌతమ్‌నగర్‌లో ఘనంగా పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు

**మల్కాజిగిరి, 25 సెప్టెంబర్ (జనసముద్రం న్యూస్):**

గౌతమ్‌నగర్ డివిజన్‌లో బీజేపీ నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతి వేడుకలను నిర్వహించారు. డివిజన్ అధ్యక్షులు




ఈసం రాకేష్ ఆధ్వర్యంలో గౌతమ్‌నగర్ చౌరస్తాలో జరిగిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ సీనియర్ నాయకులు మాట్లాడుతూ.. పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ ఆలోచనలు, సేవలను స్మరించుకున్నారు. ఆయన ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

కార్యక్రమంలో డివిజన్ బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం "భారత్ మాతాకీ జై.. జై హింద్" అంటూ నినాదాలు చేశారు.

# నిమజ్జన భక్తులకు ప్రసాద వితరణ .. మానవసేవే మాధవసేవ టీం సేవాభావం

**మల్కాజిగిరి, 25 సెప్టెంబర్ (జనసముద్రం న్యూస్):**



వినాయక నిమజ్జనానికి తరలివచ్చిన భక్తులకు మల్కాజిగిరిలోని "మానవసేవే మాధవసేవ" టీం సేవా కార్యక్రమం చేపట్టింది. సఫిల్‌గూడ మినీ ట్యాంక్ వద్ద భక్తుల కోసం ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.

కార్యక్రమంలో భాగంగా గణనాథుడు, సుబ్రహ్మణ్య స్వామి, అయ్యప్ప స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భక్తులకు పులిహోర, దద్దోజనం, తాగునీరు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా టీం గ్రూప్ అడ్మిన్ కుమ్మరి రాజు మాట్లాడుతూ.. వినాయక నిమజ్జనానికి వచ్చే భక్తులకు ఆహారం, నీరు అందించాలనే సంకల్పంతో గత ఐదేళ్లుగా ఈ సేవా కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నట్లు తెలిపారు. సేవా కార్యక్రమానికి సహకరించిన గ్రూప్ సభ్యులు, దాతలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. శ్రీనివాస క్యాటరర్స్ శ్రీనివాసరావు, లక్ష్మణ్ యాదవ్, ఎక్సైడ్ బ్యాటరీస్ వెంకటేష్, మోహన్ రాజు, డాక్టర్ సుధాకర్, జంగాల శ్రీరామ్ యాదవ్, శ్రీనివాస్ చారి, మహమ్మద్ రషీద్ తదితరుల సహకారంతో కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో కుమ్మరి రాజు, మహమ్మద్ రషీద్, వెంకటేష్, రాహుల్ తదితరులు పాల్గొని భక్తులకు ప్రసాదాలను పంపిణీ చేశారు.

# సీఈసీ రాజీనామా చేయాలంటూ మల్కాజిగిరిలో కాంగ్రెస్ నిరసన..

**మల్కాజిగిరి, 25 సెప్టెంబర్ (జనసముద్రం న్యూస్):**



ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ వైఖరిని నిరసిస్తూ మల్కాజిగిరి చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. దేశవ్యాప్తంగా సీఈసీకి వ్యతిరేకంగా కాంగ్రెస్ నిరసనలకు పిలుపునిచ్చిన నేపథ్యంలో ఈ కార్యక్రమం చేపట్టినట్లు పార్టీ నాయకులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజ్యాంగానికి విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని కాంగ్రెస్ ఆరోపిస్తోందని, ఆయన వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల కమిషన్ వైఖరిని నిరసిస్తూ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం సీఈసీ దిష్టిబొమ్మను దహనం చేశారు.

ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు ప్రేమ్ కుమార్, జితేంద్రనాథ్, మల్కాజిగిరి ఇన్‌చార్జ్ లక్ష్మీకాంతరెడ్డి, బి-బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, బి.కె. శ్రీనివాస్, గుండా నిరంజన్, జీఎన్‌వీ సతీష్ కుమార్, పిట్టల శ్రీనివాస్, రాందాస్, సంతోష్ ముదిరాజ్, డివిజన్ అధ్యక్షులు జీడి సంపత్ గౌడ్, వైనాల ప్రవీణ్, సత్యమూర్తి, యూసుఫ్ భాయ్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన చల్మెడ

**జన సముద్రం న్యూస్ రాజన్న సిరిసిల్ల జిల్లా రూరల్ ప్రతినిధి సెప్టెంబర్ 25**




వేములవాడ రూరల్ మండలం బొల్లారం గ్రామానికి చెందిన జూల భారతికి ఇటీవల శస్త్రచికిత్స జరగగా వారిని ఆరోగ్య పరిస్థితి ఎలా ఉందని తెలుసుకుని అలాగే ఇదే గ్రామానికి చెందిన బోరుగయ కాశీరామ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు వారి వెంట మండల అధ్యక్షుడు గోసుకుల రవి సీనియర్ నాయకులు ఏస తిరుపతి జంకే శ్రీనివాస్ రెడ్డి పసుల అంజి నాయకులు మెరుపుల కార్తిక్ రెడ్డి శ్రవణ్ రమేష్ శ్రీనివాస్ గంగరాజు సాయి గోవర్ధన్ హన్మయ్య వివేక్ తదితరులు ఉన్నారు.

# రహదారిపై వర్షపు నీరు.. చర్యలు చేపట్టిన ఎంపీడీవో, సర్పంచ్ స్వప్న.

**జన సముద్రం న్యూస్ పినపాక నియోజకవర్గం ప్రతినిధి, సెప్టెంబర్ 25.**



పినపాక మండలం, భూపాలపట్నం గ్రామపంచాయతీ పరిధిలో భారీ వర్షాల కారణంగా రహదారిపై వర్షపు నీరు నిలిచిపోయింది. దీంతో రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడుతున్న విషయం గుర్తించిన సర్పంచ్ స్వప్న వెంటనే స్పందించారు. పంచాయతీ సిబ్బందితో కలిసి నీరు నిలిచిన ప్రాంతంలో అవసరమైన చర్యలు చేపట్టారు. చేపట్టిన పనులను ఎంపీడీవో సంకీర్త్, ఎంపీవో వెంకటేశ్వరరావు పరిశీలించి, సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని సిబ్బందికి సూచించారు. దీంతో స్థానికులు సర్పంచ్, అధికారుల స్పందనపై హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ అరుణ శ్రీ, గ్రామపంచాయతీ సిబ్బంది, వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

# రక్త దాతకు మానవతా నుంచి చిరు సత్కారం.



**లక్కీరెడ్డిపల్లి జనసముద్రంన్యూస్ సెప్టెంబర్ 25**



మానవత ఆత్మీయ సహకార కమిటీ చైర్మెన్,మరియు లాస్ట్ బెంచ్ డైరీ చిత్రంలో కథా నాయకుడు,అయినటువంటి కొలిమి పక్కీరయ్య కు ,తెలుగు రాష్ట్రాలలో రక్తదానంలో 37 సార్లు రక్త ధానము,15 సార్లు ప్లేట్ లెస్ సెల్స్ దానశీ మొత్తం 52 సార్లు దానం చేసినందుకు గాను ఉత్తమ సేవా పురస్కారం అందుకున్న శుభ సందర్భంగా లక్కిరెడ్డి పల్లి మానవత శాఖ ఆదివారం సన్మానించనున్నట్లు చైర్మెన్ బాల సుబ్రమణ్యంతెలిపారు.ఈ కార్యక్రమానికి మానవత సభ్యులందరూ హాజరై జయప్రదం చేయవలసిందిగా కోరారు

# మాచర్లలో డాక్టర్ ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం కళా పరిషత్ ఆధ్వర్యంలో..

- ఘనంగా జరిగిన ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం వర్ధంతి వేడుక..
- ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం పాట ఉన్నంతవరకు చనిపోయినా సజీవుడే.. డాక్టర్ కమలాసన్ రావు

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల, సెప్టెంబర్ 25:**

గాన గంధర్వుడు, గొప్ప నేపథ్య గాయకుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం పాట బ్రతికున్నంత వరకు చనిపోయినా లోకంలో సజీవంగా ఉన్నట్లేనని డాక్టర్ ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం కళా పరిషత్ గౌరవ అధ్యక్షులు డాక్టర్ ముటుకుల కమలాసన్ రావు అన్నారు.

మాచర్లలో ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం 6వ వర్ధంతి కార్యక్రమాన్ని డా. ఎస్.పి.బాల సుబ్రహ్మణ్యం కళాపరిషత్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని మాచర్ల పట్టణంలోని రామాటాకీస్ లైన్లో ఉన్న కౌముధి స్కానింగ్ సెంటర్లో ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ కమలాసన్ రావు మాట్లాడుతూ.. బాలసుబ్రహ్మణ్యం



అన్ని భాషలలో 40 వేలకు పైగా పాటలు పాడిన గొప్ప గాయకుడని, ఆయన పాడిన భక్తి పాటలను ప్రతిరోజు దేవాలయాలపై ఉదయాన్నే వింటూ భక్తిపారవశ్యంలో తరించిపోయే

వారు ఎంతో మంది ఉన్నారని అన్నారు. భక్తి పాటలే కాకుండా లవ్ మెలోడీ, ట్రాజిడీ, హాస్యం, శృంగార భరితమైన పాటలు, యువతను, ఉగ్రూతలూగించే హుషారైన పాటలు ఇలా అన్ని వయస్కుల వారు ఆసక్తిగా వినగలిగే పాటలు పాడిన గొప్ప గాయకుడని, అంతటి గాయకుడు తెలుగు సినీ పరిశ్రమలో పుట్టబోడని కొనియాడారు. కరోన మహమ్మారి ఆయనను పొట్టన పెట్టుకుందని, ఆయన మరణం సంగీత ప్రియులకు, తెలుగు ప్రజలకు తీరని లోటును మిగిల్చిందని అన్నారు. ఈటీవీలో ప్రారంభించిన పాడుతా తీయగా కార్యక్రమం ద్వారా అనేక మంది గాయనీ గాయకులను తయారుచేసి సినీ పరిశ్రమకు అందించిన ఘనత ఎస్పీ బాలసుబ్రహ్మణ్యంకే దక్కుతుందన్నారు. అనంతరం కళా పరిషత్ అధ్యక్షులు పఠాన్ జాన్ ఖాన్ మాట్లాడుతూ డాక్టర్ ఎస్పి బాలసుబ్రహ్మణ్యం కళా పరిషత్ పేరుతో రెండు తెలుగు రాష్ట్రాల స్థాయిలో బాలసుబ్రమణ్యం జయంతిని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం జూన్ మాసంలో రెండు తెలుగు రాష్ట్రాల స్థాయిలో మాచర్ల పట్టణంలో కనీవినీ ఎరుగని రీతిలో "స్వర నీరాజనం" మెగా పాటల పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి సంవత్సరం ఈ పోటీలకు సుమారు 150 మంది గాయనీ గాయకులు పాల్గొనడం జరుగుతుందన్నారు. ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం గొప్ప గాయకుడని, ఆయన పాడిన పాటలను వింటుంటే ఎంతటి బాధనైనా మరిచిపోయే విధంగా మనసు ఉల్లాసంగా ఉంటుందని, పాట ఉన్నంతవరకు ఆయన ప్రతి ఒక్కరిలో బ్రతికే ఉంటారని అన్నారు. కళా

పరిషత్ ప్రధాన కార్యదర్శి మాగులూరి రాంబాబు మాట్లాడుతూ ఎస్పీ బాలసుబ్రహ్మణ్యంకు 2001లో పద్మశ్రీ అవార్డు, 2011లో పద్మభూషణ్, ఆయన మరణానంతరం పద్మవిభూషణ్ అవార్డులు ఇచ్చి భారత ప్రభుత్వం ఘనంగా సత్కరించినట్లు పేర్కొన్నారు. అంతేకాక తెలుగు సినీ పరిశ్రమలో ఫిలింఫేర్,సైమా అవార్డులతో పాటు పలు భాషల్లో పాడిన పాటలకు ఆయా రాష్ట్రాలకు చెందిన సినీ పరిశ్రమలు, ప్రభుత్వాలు అనేక అవార్డులు ఇవ్వడం జరిగిందని తెలిపారు. భవిష్యత్తులో కళాపరిషత్తు తరఫున మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు మాగులూరి రాంబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిషత్ సభ్యులు కె. శివశంకర్,గట్ల కోటిరెడ్డి,ఇల్లూరి పుల్లారెడ్డి,పులుసు శ్రీనివాసరెడ్డి, బాహాటం శేషగిరి రాజు తదితరులు పాల్గొన్నారు.

# కొయ్యూరు సీడీపీఓగా ఎం.వి.కె. సత్యశ్రీ బాధ్యతల స్వీకరణ

**జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్.తేది సెప్టెంబర్ 25**



కొయ్యూరు మండల నూతన శిశు అభివృద్ధి ప్రాజెక్టు అధికారి (సీడీపీఓ)గా ఎం.వి.కె. సత్యశ్రీ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. శ్రీకాకుళం జిల్లా ఆముదాలవలసలో సీడీపీఓగా విధులు నిర్వహిస్తున్న ఆమె బదిలీపై కొయ్యూరుకు వచ్చారు.

ఇప్పటివరకు కొయ్యూరు సీడీపీఓగా విధులు నిర్వహించిన దేవమణి బదిలీపై మన్యం జిల్లా కురుపాం వెళ్లారు. ఆమె స్థానంలో సత్యశ్రీ బాధ్యతలు చేపట్టారు.కొయ్యూరు మండలంలో మహిళలు, చిన్నారుల సంక్షేమం, అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణ, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో తన వంతు కృషి చేస్తానని సత్యశ్రీ తెలిపారు. కొత్తగా బాధ్యతలు స్వీకరించిన సీడీపీఓకు సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు అభినందనలు తెలిపారు.

# పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా..

ఘన నివాళులు అర్పించిన శివారెడ్డి

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల, సెప్టెంబర్ 25 :**

భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకుల్లో ప్రముఖులు, ఏకాత్మ మానవతావాద సిద్ధాంతాన్ని ప్రతిపాదించిన మహనీయుడు పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా.. అమరావతి పార్టీ ఏపీ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు మాచర్ల, సత్తెనపల్లి అసెంబ్లీ స్థానాల ఎమ్మెల్యే అభ్యర్థి నవులూరి శివారెడ్డి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన దేశానికి అందించిన సేవలను, పార్టీ కోసం చేసిన కృషిని స్మరించుకున్నారు. పేదలు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా ఆయన చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని శివారెడ్డి పేర్కొన్నారు.



నవులూరి శివారెడ్డి,
అమరావతి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు మాచర్ల, సత్తెనపల్లి అసెంబ్లీ స్థానాల ఎమ్మెల్యే అభ్యర్థి.

# మైసంపల్లి జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో 'నేను కలలు కన్న భారత్' పోటీలు

- 2047 నాటికి భారత్ ఎలా ఉండాలో విద్యార్థుల ఆలోచనలకు వేదిక

**జనసముద్రం న్యూస్ కోహెడ సెప్టెంబర్ 25: (కోహెడ ప్రసాదరావు)**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రజాజీవితంలో 25 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా నిర్వహిస్తున్న పీఎం సేవా సంకల్ప అభియాన్ లోభాగంగా సిద్దిపేట జిల్లా కోహెడ మండలం మైసంపల్లి గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు 'నేను కలలు కన్న భారత్' చిత్రలేఖనం, ఉపన్యాస పోటీలు శుక్రవారం నిర్వహించారు. బిజెపి నాయకుల ఆధ్వర్యంలో ఈ పోటీలు నిర్వహించారు.

2047 నాటికి భారతదేశం ఎలా ఉండాలి?, దేశ భవిష్యత్తుపై విద్యార్థుల కలలు, ఆలోచనలు, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై విద్యార్థుల అవగాహన వంటి అంశాలపై పోటీలు నిర్వహించారు.విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని తమ సృజనాత్మకతను, ఆలోచనా విధానాన్ని, దేశ భవిష్యత్తుపై తమ ఆకాంక్షలను విద్యార్థులు వ్యక్తపరిచారు.

ఉపన్యాస పోటీల విజేతలను క్రింది విధంగా ఎంపిక చేశారు

ప్రథమ బహుమతి: భాషంపల్లి శ్రీ చరణ్ -- 10.వ తరగతి ద్వితీయ బహుమతి: చిల్ల అనురిద్ -- 10.వ తరగతి తృతీయ బహుమతి: చిట్యాల వర్షిత -- 9.వ తరగతి,

చిత్రలేఖనం పోటీల విజేతలు

ప్రథమ బహుమతి: భాషంపల్లి రీక్షిత -- 6.వ





తరగతి ద్వితీయ బహుమతి: తాడూరి రిషి -- 8.వ తరగతి తృతీయ బహుమతి: భాషంపల్లి తరుణ్ -- 8.వ తరగతి,

విజేతలకు స్థానిక సర్పంచ్ పకీడే సంపత్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో కలిసి బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి, పి ఎం సేవా సంకల్ప్ అభియాన్ జిల్లా కన్వీనర్ ఖమ్మం వేంకటేశం, బిజెపి మండల అధ్యక్షుడు జాలిగం రమేష్, స్థానిక ఉపసర్పంచ్ ఎల్లబోయిన రాజ్ కుమార్ బహుమతులు అందజేశారు.

విద్యార్థుల ఆలోచనలే వికసిత్ భారత్‌కు పునాది: ఖమ్మం వేంకటేశం

ఈ సందర్భంగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి, పీఎంసేవా సంకల్ప్ అభియాన్ జిల్లా కన్వీనర్ ఖమ్మం వేంకటేశం మాట్లాడుతూ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి జన్మదినం సందర్భంగా సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 17 వరకు నెలరోజుల పాటు దేశవ్యాప్తంగా సేవా సంకల్ప అభియాన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సేవా సంకల్ప అభియాన్‌లో భాగంగా విద్యార్థుల్లో దేశభక్తి, జాతీయ భావన, సామాజిక బాధ్యత, సృజనాత్మకతను పెంపొందించడంతో పాటు 2047 నాటికి వికసిత్ భారత్ ఎలా ఉండాలనే అంశంపై నేటి తరం విద్యార్థుల ఆలోచనలను వెలుగులోకి తీసుకురావడమే 'నేను కలలు కన్న భారత్' కార్యక్రమం ఉద్దేశ్యమని తెలిపారు.

మైసంపల్లి పాఠశాలలో 6.వ తరగతి నుంచి 8 వ తరగతి విద్యార్థులకు చిత్రలేఖనం, 6.వ తరగతి నుంచి 10.వ తరగతి విద్యార్థులకు ఉపన్యాస పోటీలు నిర్వహించినట్లు చెప్పారు. విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి పాలన, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు, దేశ ప్రగతి, 2047 భారతదేశంపై తమ ఆలోచనలను వ్యక్తపరిచారని తెలిపారు.

చిత్రలేఖనం పోటీల్లో జిల్లా స్థాయిలో ఎంపికైన చిత్రాలను ప్రదర్శనకు ఉంచి, అనంతరం ఎంపికైన చిత్రాలను రాష్ట్రస్థాయి ప్రదర్శనకు పంపనున్నట్లు ఖమ్మం వేంకటేశం తెలిపారు. రాష్ట్రస్థాయిలో ఎంపికయ్యే విజేతలకు నిర్ణయించిన నగదు బహుమతులు ప్రథమ 1.లక్ష ద్వితీయ 50.వేలు తృతీయ 25.వేలు అందజేస్తారని చెప్పారు.

నేటి విద్యార్థులే రేపటి భారతదేశానికి నాయకత్వం వహించబోతున్నారని, వారి కలలు--ఆలోచనలు--సృజనాత్మకత వికసిత్ భారత్ నిర్మాణానికి ఎంతో కీలకమని ఖమ్మం వేంకటేశం పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో బిజెపి మండల కార్యదర్శి బొమ్మగాని రంజిత్ గౌడ్, బిజెపి యువమోర్చా మండల అధ్యక్షుడు నాగు అజయ్ పటేల్, పుప్పాల కేదారి, ఇట్టబోయిన శ్రీకాంత్, ఏనుగుల ఎల్లయ్య, లింగంపల్లి వెంకటేష్, సంగెం శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

అలాగే పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు జి. రవికుమార్, ఎం. సత్యనారాయణ, టి. అంజయ్య, కె. రాజయ్య, ఎ. అనంతలక్ష్మి, ఎం.డి. యాకూబ్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# పోలింగ్ స్టేషన్ జాబితాను పబ్లికేషన్ చేయాల్సిందిగా ఆదేశం

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల, సెప్టెంబర్ 25;**

ఏపీ రాష్ట్ర ఎన్నికల కమీషన్ విజయవాడ వారు సి.ఆర్.నెం. 525- ఎస్ఈసి-ఎఫ్2/2026 21.9.2026 నా జారీ చేయబడిన ఉత్తర్వులు యందు ఆంధ్రప్రదేశ్ పురపాలక/నగర పంచాయతీల యందు జరుగు ఛైర్ పర్సన్, వార్డు నెంబర్ల ఎన్నికల నిమిత్తం మాచర్ల పట్టణ 36 వార్డుల యందు పోలింగ్ స్టేషన్ లను ఏర్పాటు చేసుకొని పోలింగ్ స్టేషన్ జాబితాను పబ్లికేషన్ చేయాల్సిందిగా ఆదేశించియున్నారు. అందు పై ప్రభుత్వ నిబంధనలు మరియు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మాచర్ల పురపాలక సంఘంలో ఉన్న 36 వార్డుల యందు 71 పోలింగ్ స్టేషన్ లను గుర్తించి, డ్రాఫ్ట్ పోలింగ్ స్టేషన్ జాబితాను జిల్లా



ఎన్నికల అధికారికి మరియు కలెక్టర్ వారి ఆమోదంతో 25.9.2026 న మాచర్ల పురపాలక సంఘం నందు పబ్లికేషన్ చేయటం జరిగింది. డ్రాఫ్ట్ పోలింగ్ స్టేషన్ జాబితాపై అన్ని రాజకీయ పార్టీలు, ఎమ్మెల్యే, ఎంపీ నుండి సలహాలు, సూచనలు స్వీకరించే ప్రక్రియ 26.9.2026 లోపు చేపట్టబడుతుందని మాచర్ల మున్సిపల్ కమిషనర్ వేణు బాబు తెలిపారు.

# 4వ వార్డులో జరిగిన ఇంటింటికి తెలుగుదేశం పార్టీ ప్రచార కార్యక్రమం

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల, సెప్టెంబర్ 25;**

మాచర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదేశాలు మేరకు మాచర్ల పట్టణంలోని 4వ వార్డులో "ఇంటింటికి తెలుగుదేశం" పార్టీ ప్రచార కార్యక్రమం విజయవంతంగా జరిగింది. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించడంతో పాటు వాటిని అమలు చేయడంలో ఏమైనా సమస్యలు ఉంటే ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి దృష్టికి తీసుకెళ్తామని స్పష్టంగా ప్రజలకు తెలియజేయటమైనది. మాచర్ల నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నందుకు ప్రజలు



హర్షం వ్యక్తం చేస్తున్నారని నాయకులు చెప్పారు. ఈ కార్యక్రమంలో 3,4 వార్డుల ఇంచార్జ్ బృంగారమణ,దుర్గారావు ,సుభానీ సాహెబ్, కందుల నారాయణరెడ్డి ,4 వ వార్డు ఇంచార్జ్ గట్ల కోటిరెడ్డి ,టీడీపీ నాయకులు మస్తాన్ వలి ,షేక్ ఖాసీంసైదా,షేక్ ఇస్మాయిల్,షేక్ బాలసైదా,బీజేపీ,జనసేన,టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాచర్లలో డాక్టర్ ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం కళా పరిషత్ ఆధ్వర్యంలో ఘనంగా ఎస్పీబి వర్ధంతి

- ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం పాట ఉన్నంతవరకు చనిపోయినా సజీవుడే.. డాక్టర్ కమలాసన్ రావు

**జన సముద్రం న్యూస్ పల్నాడు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 25**

మాచర్ల: గాన గంధర్వుడు, గొప్ప నేపథ్య గాయకుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం పాట బ్రతికున్నంత వరకు చనిపోయినా లోకంలో సజీవంగా ఉన్నట్లేనని డాక్టర్ ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం కళా పరిషత్ గౌరవ అధ్యక్షులు డాక్టర్ ముటుకుల కమలాసన్ రావు అన్నారు.

మాచర్లలో ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం 6వ వర్ధంతి కార్యక్రమాన్ని డా. ఎస్.పి.బాల సుబ్రహ్మణ్యం కళాపరిషత్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని మాచర్ల పట్టణంలోని రామాటాకీస్ లైన్లో ఉన్న కౌముధి స్కానింగ్ సెంటర్లో ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా డాక్టర్ కమలాసన్ రావు మాట్లాడుతూ బాలసుబ్రహ్మ ణ్యం అన్ని భాషలలో 40 వేలకు పైగా పాటలు పాడిన గొప్ప గాయకుడని, ఆయన పాడిన భక్తి పాటలను ప్రతిరోజు దేవాలయాలపై ఉదయాన్నే వింటూ భక్తిపారవశ్యంలో తరించిపోయే

వారు ఎంతో మంది ఉన్నారని అన్నారు. భక్తి పాటలే కాకుండా లవ్ మెలోడీ, ట్రాజిడీ,హాస్యం,శృంగార భరితమైన పాటలు, యువతను, ఉగ్రూతలూగించే హుషారైన పాటలు ఇలా అన్ని వయస్కుల వారు ఆసక్తిగా వినగలిగే పాటలు పాడిన గొప్ప గాయకుడని, అంతటి గాయకుడు తెలుగు సినీ



పరిశ్రమలో పుట్టబోడని కొనియాడారు. కరోన మహమ్మారి ఆయనను పొట్టన పెట్టుకుందని, ఆయన మరణం సంగీత ప్రియులకు, తెలుగు ప్రజలకు తీరని లోటును మిగిల్చిందని అన్నారు. ఈటీవీలో ప్రారంభించిన పాడుతా తీయగా కార్యక్రమం ద్వారా అనేక మంది గాయనీ గాయకులను తయారుచేసి సినీ పరిశ్రమకు అందించిన ఘనత ఎస్పీ బాలసుబ్రహ్మణ్యంకే దక్కుతుందన్నారు. అనంతరం కళా పరిషత్ అధ్యక్షులు పఠాన్ జాన్ ఖాన్ మాట్లాడుతూ డాక్టర్ ఎస్పి బాలసుబ్రహ్మణ్యం కళా పరిషత్ పేరుతో రెండు తెలుగు రాష్ట్రాల స్థాయిలో బాలసుబ్రమణ్యం జయంతిని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం జూన్ మాసంలో రెండు తెలుగు రాష్ట్రాల స్థాయిలో మాచర్ల పట్టణంలో కనీవినీ ఎరుగని రీతిలో "స్వర నీరాజనం" మెగా పాటల పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి సంవత్సరం ఈ పోటీలకు సుమారు 150 మంది గాయనీ గాయకులు పాల్గొనడం జరుగుతుందన్నారు. ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం గొప్ప గాయకుడని, ఆయన పాడిన పాటలను వింటుంటే ఎంతటి బాధనైనా మరిచిపోయే విధంగా మనసు ఉల్లాసంగా ఉంటుందని, పాట ఉన్నంతవరకు ఆయన ప్రతి ఒక్కరిలో బ్రతికే ఉంటారని అన్నారు. కళా

పరిషత్ ప్రధాన కార్యదర్శి మాగులూరి రాంబాబు మాట్లాడుతూ ఎస్పీ బాలసుబ్రహ్మణ్యంకు 2001లో పద్మశ్రీ అవార్డు, 2011లో పద్మభూషణ్, ఆయన మరణానంతరం పద్మవిభూషణ్ అవార్డులు ఇచ్చి భారత ప్రభుత్వం ఘనంగా సత్కరించినట్లు పేర్కొన్నారు. అంతేకాక తెలుగు సినీ పరిశ్రమలో ఫిలింఫేర్,సైమా అవార్డులతో పాటు పలు భాషల్లో పాడిన పాటలకు ఆయా రాష్ట్రాలకు చెందిన సినీ పరిశ్రమలు, ప్రభుత్వాలు అనేక అవార్డులు ఇవ్వడం జరిగిందని తెలిపారు. భవిష్యత్తులో కళాపరిషత్తు తరఫున మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు మాగులూరి రాంబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిషత్ సభ్యులు కె. శివశంకర్,గట్ల కోటిరెడ్డి,ఇల్లూరి పుల్లారెడ్డి,పులుసు శ్రీనివాసరెడ్డి, బాహాటం శేషగిరి రాజు తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల ఎదుగుదలకు నులిపురుగుల నివారణ తప్పనిసరి

**లక్కీరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 25**

నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా స్థానిక నలంద విద్యానికేతన్ హై స్కూల్ ,విశ్వభారతి,మనీషా స్కూల్ , ఏపీ మోడల్ స్కూల్ లలో నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రమేష్ సి హెచ్ ఓ రవీంద్రలు మాట్లాడుతూ నులిపురుగుల నివారణ దినోత్సవ సందర్భంగా మండలంలోని 10000మందికి నులిపురుగుల మందులు 1నుండి19 సంవత్సరాలు వయసు కలిగిన విద్యార్థులకు పంపిణీ చేశారని దీనివల్ల విద్యార్థి ఆరోగ్యవంతంగా ఉండటమే కాకుండా శారీరక ఎదుగుదల బాగుంటుందని,చికాకు,కడుపులో వికారం, లాంటి అనారోగ్య సమస్యలు ఉత్పన్న మవుతాయనీ, కావున ప్రతి ఒక్కరు క్రమం తప్పకుండా ప్రతి 6



నెలలకు ఒకసారి అల్బెండోజోల్ మాత్రలు వేసుకొని నులిపురుగులు బారిన పడకుండా జాగ్రత్త వహించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం రెడ్డమ్మ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

ఫోటో రైటర్
విద్యార్థులకు నులుపురుగు మాత్రలు వేస్తున్న ప్రిన్సిపల్ రమేష్

# అనారోగ్య బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థిక సహాయం

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా సెప్టెంబర్ 25 ద్వారకాతిరుమల**

దేవరపల్లి మండలం దుద్దుకూరు గ్రామానికి చెందిన తాడేపల్లి అంబేద్కర్ అనారోగ్యంతో రాజమండ్రి గంగ ఆసుపత్రి ఐసీయూలో చికిత్స పొందుతున్నారు. వైద్య ఖర్చుల నిమిత్తం గోపాలపురం శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు రూ.10 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ప్రకాశరావుపాలెంలోని తన కార్యాలయంలో బాధిత కుటుంబ సభ్యులకు నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో తూర్పు గోదావరి జిల్లా రైతు అధ్యక్షులు ముళ్లపూడి దొరజీ, దుద్దుకూరు గ్రామ నాయకులు పాల్గొన్నారు.



# వ్యాపారుల సంక్షేమం, డిజిటల్ సాధికారతపై జాతీయ బోర్డు సమీక్ష

**●జీఎస్టీ సమస్యలు, రుణ సదుపాయాలు, ఎగుమతుల ప్రోత్సాహంపై చర్చ**

**●హైదరాబాద్, జైపూర్‌లలో డిజిదుకాణ్‌తో 19 వేల మంది రిటైలర్ల అనుసంధానం**

వ్యాపారుల సంక్షేమం, వ్యాపార నిర్వహణ సౌలభ్యం, డిజిటల్ సాధికారత, ఆర్థిక వనరుల లభ్యత, కేంద్ర--రాష్ట్ర సమన్వయం, ఎగుమతుల ప్రోత్సాహం తదితర అంశాలపై జాతీయ వ్యాపారుల సంక్షేమ బోర్డు (ఎన్‌టీడబ్ల్యూబీ) సమీక్షించింది. బోర్డు 11వ సమావేశాన్ని న్యూఢిల్లీలోని వాణిజ్య భవన్‌లో హైబ్రిడ్ విధానంలో నిర్వహించారు. జీఎస్టీ, ఎంఎస్‌ఎంఈలు, వ్యాపారుల ఫిర్యాదుల పరిష్కారం, డిజిటల్ వేదికలు, రిటైలర్లు, తయారీదారులు, ఎగుమతిదారులు, సేవల రంగ ప్రతినిధులకు సంస్థాగత సహకారాన్ని బలోపేతం చేయడంపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు.

**జీఎస్టీ విధానాల సరళీకరణకు ప్రతిపాదనలు**

జీఎస్టీ హేతుబద్ధీకరణ, రీఫండ్‌లలో ఆలస్యం, సుదీర్ఘ ఆడిట్ ప్రక్రియ, క్షమాభిక్ష పథకాలు, ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ (ఐటీసీ) లోపాలు, పెండింగ్ అప్పీళ్ల పరిష్కారం తదితర అంశాలను సభ్యులు ప్రస్తావించారు. వ్యాపారులకు సంబంధించిన ప్రతినిధులను ఎంఎస్‌ఎంఈ సౌకర్య కమిటీల్లో చేర్చాలని సూచించారు. రుణ దరఖాస్తులను 30 రోజుల్లో పరిష్కరించేలా కేంద్రీకృత రుణ పోర్టల్‌ను ఏర్పాటు చేయడం, సిబిల్ స్కోర్ విధానంలో సంస్కరణలు తీసుకురావడం, వ్యాపారుల ఫిర్యాదుల కోసం ప్రత్యేక హెల్ప్‌లైన్లు ఏర్పాటు చేయడంపై చర్చించారు.

**వ్యాపారులకు రుణ చెల్లింపుల్లో వెసులుబాటు**

ప్రభుత్వ కాంట్రాక్టర్లకు సకాలంలో బిల్లులు చెల్లించడం, సాంకేతిక కారణాలతో విధించే జరిమానాల నుంచి రక్షణ కల్పించడం, వ్యాపారాలు మందగించే కాలంలో రుణ వాయిదాల చెల్లింపులకు వెసులుబాటు ఇవ్వడం వంటి సంక్షేమ చర్యలను సభ్యులు ప్రతిపాదించారు. డిజిటల్ సాధికారతలో భాగంగా ఓఎన్‌డీసీ, డిజిదుకాణ్ సేవలను జిల్లా స్థాయికి విస్తరించడం, నీతి ఆయోగ్ ఆధ్వర్యంలో మహిళా




పారిశ్రామికవేత్తల సహాయ కేంద్రాలను ఏర్పాటు చేయడం, ఫిర్యాదుల పరిష్కారానికి పోష్ సెల్స్, సైబర్ మోసాల పరిష్కార వ్యవస్థలను బలోపేతం చేయడంపై చర్చ జరిగింది.

**ఎగుమతుల్లో వ్యాపారులు, ఎంఎస్‌ఎంఈల భాగస్వామ్యం**

ఎగుమతి అవకాశాలపై వ్యాపారులు, సూక్ష్మ, చిన్న, మధ్యతరహా సంస్థల్లో అవగాహన పెంచాలని బోర్డు సూచించింది. ఎగుమతులకు అవసరమైన సంస్థాగత సహకారాన్ని బలోపేతం చేసి, భారత్‌ను అంతర్జాతీయంగా పోటీతత్వం కలిగిన వాణిజ్య దేశంగా తీర్చిదిద్దాలని పేర్కొంది. రంగాలవారీ సమస్యలను పరిశీలించి ప్రభుత్వానికి నిర్మాణాత్మక విధాన సిఫార్సులు అందించేందుకు ప్రత్యేక కమిటీలు, కార్యబృందాలను ఏర్పాటు చేయాల్సిన అవసరాన్ని సభ్యులు ప్రస్తావించారు.

**40 వేల నిబంధనల సరళీకరణ**

జాతీయ వ్యాపారుల సంక్షేమ బోర్డు చైర్మన్ సునీల్ జె. సింఘీ సమావేశానికి అధ్యక్షత వహించారు. వ్యాపారుల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంస్కరణలను ఆయన వివరించారు. జన్ విశ్వాస్ చట్టం ద్వారా 40 వేల నిబంధనలను హేతుబద్ధీకరించినట్లు తెలిపారు. మధ్యప్రదేశ్, పంజాబ్, ఉత్తరప్రదేశ్, తమిళనాడులో రాష్ట్ర వ్యాపారుల సంక్షేమ బోర్డులను ఏర్పాటు చేశారని చెప్పారు. గోవా, తెలంగాణ నుంచి కూడా బోర్డుల ఏర్పాటుకు లిఖితపూర్వక ధ్రువీకరణలు అందినట్లు వెల్లడించారు. జిల్లా సహాయ కేంద్రాల ఏర్పాటు పురోగతిని సమీక్షించారు. కేంద్ర--రాష్ట్ర సమన్వయాన్ని బలోపేతం చేసేందుకు వరుసగా 100 వర్చువల్ సమావేశాలు విజయవంతంగా నిర్వహించినట్లు సింఘీ తెలిపారు. స్వదేశీ జాగరణ్ మంచ్ ఆధ్వర్యంలో జూన్ 29న భామాషా జయంతిని 'రాష్ట్రీయ వ్యాపారి దివస్'గా నిర్వహించడం, డెహ్రాడూన్, ఇండోర్‌లో వ్యాపారి సంవాద్, చండీగఢ్, ఇండోర్‌లో తిరంగా యాత్ర కార్యక్రమాలను ప్రస్తావించారు.

**డిజిదుకాణ్‌తో కిరాణా దుకాణాల డిజిటలీకరణ**

తదుపరి తరం జీఎస్టీ 2.0 సంస్కరణలు, ఓఎన్‌డీసీ అనుసంధానం, డిజిదుకాణ్ విస్తరణపై కూడా సమావేశంలో చర్చించారు. ఓఎన్‌డీసీ చేపట్టిన బీ2బీ కొనుగోళ్లు, కిరాణా దుకాణాల డిజిటలీకరణ కార్యక్రమమైన డిజిదుకాణ్ ద్వారా ఒకే ఆర్డరింగ్ వేదికపై సరుకులను కొనుగోలు చేసే అవకాశం కల్పిస్తున్నారు. ప్రస్తుతం హైదరాబాద్, జైపూర్‌లలో 19 వేలకుపైగా రిటైలర్లు ఈ వేదికను ఉపయోగిస్తున్నట్లు తెలిపారు.

**2027 నుంచి వినియోగదారుల రక్షణ సవరణలు**

సమావేశ ప్రారంభంలో పరిశ్రమలు, అంతర్గత వాణిజ్య ప్రోత్సాహక విభాగం (డీపీఐఐటీ) డైరెక్టర్ యువరాజ్ రవీంద్ర పాటిల్ సభ్యులకు స్వాగతం పలికారు. బోర్డు కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని, డీపీఐఐటీ నిర్వహించే వీడియో సమావేశాలపై మరింత ప్రచారం కల్పించాలని కోరారు. జీవన సౌలభ్యాన్ని పెంచే లక్ష్యంతో రూపొందిస్తున్న వినియోగదారుల రక్షణ (సవరణ) బిల్లు--2026ను 2027 జనవరి 1 నుంచి అమల్లోకి తీసుకురావాలని ప్రతిపాదించినట్లు సమావేశంలో వెల్లడించారు. భారత్--బ్రిటన్ సమగ్ర ఆర్థిక, వాణిజ్య ఒప్పందం (సీఈటీఏ), ఎగుమతుల ప్రోత్సాహంపైనా చర్చించారు. వికసిత్ భారత్--2047 లక్ష్య సాధనలో భాగంగా వ్యాపారులు, వారి ఉద్యోగుల సంక్షేమం, సాధికారత కోసం విధానపరమైన సహకారం, డిజిటల్ సాధికారత, సామాజిక భద్రత, కేంద్ర--రాష్ట్ర సమన్వయాన్ని మరింత బలోపేతం చేయాలని సమావేశం నిర్ణయించింది.

# క్రియాశీల గెలాక్సీల శక్తి రహస్యాలను ఛేదించనున్న బ్లేజార్ల ఎక్స్‌రే సంకేతాలు

అత్యధిక శక్తివంతమైన రేడియేషన్‌ను విడుదల చేసే బ్లేజార్లను ఖగోళ శాస్త్రవేత్తలు పరిశీలించి, వాటిలో ఎక్స్‌రే ఉద్గారాల మూలాలకు సంబంధించిన కొత్త సంకేతాలను గుర్తించారు. ఈ పరిశోధన ద్వారా బ్లేజార్ల చుట్టూ ఉండే అత్యంత తీవ్రమైన భౌతిక పరిస్థితులతోపాటు క్రియాశీల గెలాక్సీలు శక్తిని ఎలా పొందుతున్నాయనే అంశంపై మరింత అవగాహన ఏర్పడనుంది.

విశ్వంలో అత్యంత శక్తివంతమైన బ్లేజార్లు

విశ్వంలో అత్యంత శక్తివంతమైన ఖగోళ వస్తువుల్లో బ్లేజార్లు ముఖ్యమైనవి. వీటి కేంద్రాల్లో ఉండే అత్యంత భారీ కృష్ణబిలాలు (సూపర్ మాసివ్ బ్లాక్ హోల్స్) క్రియాశీల గెలాక్సీలకు శక్తిని అందిస్తాయి. పదార్థం కృష్ణబిలం వైపు ప్రయాణించే సమయంలో అపారమైన శక్తి విడుదలవుతుంది. అదే సమయంలో అత్యంత వేగంగా కదిలే కణాల శక్తివంతమైన జెట్‌లు దాదాపు నేరుగా భూమివైపు ప్రసరిస్తాయి. అందువల్ల బ్లేజార్లు అసాధారణంగా ప్రకాశవంతంగా కనిపిస్తాయి.

వీటిలో 'టీఈవీ బ్లేజార్లు' అత్యంత ప్రత్యేకమైనవి. ఇవి టెరా ఎలక్ట్రాన్ వోల్ట్ స్థాయి వరకు చేరుకునే అత్యధిక శక్తిగల గామా కిరణాలను విడుదల చేస్తాయి.

నాలుగు బ్లేజార్లపై అధ్యయనం

బ్లేజార్ల నుంచి వెలువడే శక్తివంతమైన జెట్‌లు భూమివైపే ఉండటంతో వాటి ఎక్స్‌రే స్పెక్ట్రమ్‌లో జెట్‌ల ఉద్గారాలే ప్రధానంగా కనిపిస్తాయి. దీంతో కృష్ణబిలం చుట్టూ ఉండే అక్రీషన్ డిస్క్ వంటి గెలాక్సీలోని ఇతర ప్రాంతాల నుంచి వెలువడే రేడియేషన్‌ను గుర్తించడం కష్టమవుతోంది.

ఈ సమస్యను అధిగమించేందుకు కేంద్ర శాస్త్ర సాంకేతిక



శాఖకు చెందిన స్వయంప్రతిపత్తి సంస్థ---నైనిటాల్‌లోని ఆర్యభట్ట పరిశీలనాత్మక విజ్ఞాన పరిశోధనా సంస్థ (ఏరీస్) శాస్త్రవేత్తలు నాలుగు బ్లేజార్లను అధ్యయనం చేశారు. అత్యధిక శక్తి రేడియేషన్‌ను విడుదల చేసే ఎంఆర్‌కే 421, ఎంఆర్‌కే 501, పీజీ 1553ం113, పీకేఎస్ 2155-304 బ్లేజార్లను పరిశీలించారు. పరిశోధకులు రియా భౌమిక్, అలోక్ సి. గుప్తా నాసాకు చెందిన నైసర్, న్యూస్టార్ అంతరిక్ష టెలిస్కోపుల సమాచారాన్ని ఉపయోగించి వీటి ఎక్స్‌రే రేడియేషన్‌ను విశ్లేషించారు.

**13 ఎక్స్‌రే పరిశీలనల విశ్లేషణ**

నాలుగు టీఈవీ బ్లేజార్లకు సంబంధించిన 13 ఎక్స్‌రే పరిశీలనలను శాస్త్రవేత్తలు విశ్లేషించారు. నైసర్ టెలిస్కోప్ తక్కువ శక్తిగల ఎక్స్‌రేలను పరిశీలించగా, న్యూస్టార్ అధిక శక్తి పరిధిలోని ఎక్స్‌రేలను నమోదు చేసింది. ఈ రెండు టెలిస్కోపుల సమాచారాన్ని కలిపి విశ్లేషించడం ద్వారా బ్లేజార్ల ఎక్స్‌రే ఉద్గారాలపై విస్తృత అవగాహన పొందగలిగారు. చాలావరకు ఎక్స్‌రే స్పెక్ట్రమ్‌లను సాధారణ బ్లేజార్ ఉద్గార నమూనాతో వివరించగలిగారు. అయితే ఎంఆర్‌కే 421, ఎంఆర్‌కే 501లకు సంబంధించిన కొన్ని పరిశీలనల్లో తక్కువ ఎక్స్‌రే శక్తుల వద్ద అదనపు ఉద్గార భాగాన్ని గుర్తించారు. ఆ సమయంలో ఈ రెండు బ్లేజార్లు మధ్యస్థ లేదా తక్కువ క్రియాశీల స్థితిలో ఉన్నట్లు తేలింది.

**అక్రీషన్ డిస్క్ నుంచి ఎక్స్‌రే ఉద్గారాలు!**

ఈ రెండు బ్లేజార్లు తక్కువ క్రియాశీల స్థితిలో ఉన్నప్పుడు జెట్‌ల ఉద్గారాలతోపాటు కృష్ణబిలం చుట్టూ ఉన్న అక్రీషన్ డిస్క్ నుంచి వెలువడిన రేడియేషన్ కూడా ఎక్స్‌రే స్పెక్ట్రమ్‌కు తోడై ఉండవచ్చని పరిశోధకులు భావిస్తున్నారు.

ఎంఆర్‌కే 421లో ఇటువంటి ఆధారాలు గతంలోనూ కనిపించగా, ఎంఆర్‌కే 501లో అక్రీషన్ డిస్క్ ప్రభావానికి సంబంధించిన సంకేతాలు కనిపించడం ఇదే తొలిసారి. అయితే ఈ అంశాన్ని నిర్ధారించేందుకు మరిన్ని పరిశీలనలు అవసరమని శాస్త్రవేత్తలు తెలిపారు.

ఎంఆర్‌కే 421 ఎక్స్‌రే స్పెక్ట్రమ్‌లో ఒక నిర్దిష్ట శక్తి వద్ద స్వల్ప అదనపు శిఖరాన్ని కూడా గుర్తించారు. దీనికి కచ్చితమైన కారణం ఇంకా తెలియరాలేదు. టెలిస్కోప్ పరికరం లేదా నేపథ్య ప్రభావాలతో దీనికి సంబంధం ఉండవచ్చని పరిశోధకులు పేర్కొన్నారు.

# సాహితి ఇన్‌ఫ్రా కేసులో ఎమ్మెల్యే అరెకపూడి గాంధీకి ఈడీ సమన్లు



సాహితి ఇన్‌ఫ్రా మనీలాండరింగ్ కేసులో ఎమ్మెల్యే అరెకపూడి గాంధీకి ఈడీ సమన్లు జారీ చేసింది.

ఈనెల 27వ తేదీన హాజరు కావాలంటూ ఈడీ ఆదేశించింది. సాహితి ఇన్‌ఫ్రాటెక్ వెంచర్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌పై మనీలాండరింగ్ కేసు నమోదైన నేపథ్యంలో ఈ కేసు దర్యాప్తులో భాగంగా శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీకి ఈడీ సమన్లు జారీ చేసింది.

ఎమ్మెల్యే బ్యాంక్ ఖాతాల ద్వారా సాహితి ఇన్‌ఫ్రా నుంచి రూ.2.1 కోట్లు మళ్లించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ప్రాజెక్టులు సకాలంలో పూర్తి చేయలేదంటూ కొనుగోలుదారుల ఫిర్యాదులు చేశారు. దీనిపై తెలంగాణ పోలీసులు ఎఫ్ఐఆర్‌ల నమోదు చేశారు. దాని ఆధారంగా ఈడీ దర్యాప్తు కొనసాగుతోంది. సాహితి ఇన్‌ఫ్రా ప్రాజెక్టుల్లో రూ.842 కోట్ల మోసం జరిగినట్లు ఆరోపణలు ఉన్నాయి. ప్రీ-లాంచ్ ఆఫర్ల పేరుతో కొనుగోలుదారుల నుంచి భారీగా నిధుల సేకరించింది.

నిధులను సొంత, కుటుంబ సభ్యుల ఖాతాలకు మళ్లించినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటివరకు 56 బ్యాంక్ ఖాతాలను ఈడీ ఫ్రీజ్ చేసింది. గతంలో రూ.161 కోట్ల విలువైన ఆస్తులు కూడా అటాచ్ చేసింది. సంస్థ ఎండీ లక్ష్మీనారాయణను 2024 లో అరెస్ట్ చేశారు.

# తార్నాకలో శ్రీరామ్ వెంకటేష్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న సేవా కార్యక్రమాలు..





**ప్రధాని మోదీ ప్రజాసేవా స్ఫూర్తితో 'తార్నాక సేవా-25..**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రజాసేవా స్ఫూర్తితో బీజేపీ సికింద్రాబాద్ మహంకాళి జిల్లా ఇంటలెక్చువల్ సెల్ కన్వీనర్ శ్రీరామ్ వెంకటేష్ ఆధ్వర్యంలో తార్నాకలో 'తార్నాక సేవా-25' కార్యక్రమం కొనసాగుతోంది. ప్రజలకు ఉపయోగపడే విధంగా విద్య, వైద్యం, ఆరోగ్యం తదితర రంగాల్లో సేవా కార్యక్రమాలను చేపడుతూ శ్రీరామ్ స్థానికంగా పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా 8వ సేవా కార్యక్రమంగా చిన్నారులు, విద్యార్థులకు పుస్తకాలు, విద్యా సామగ్రిని పంపిణీ చేశారు. విద్యార్థులకు అవసరమైన పుస్తకాలు, విద్యా సామగ్రిని అందించి వారి చదువుకు శ్రీరామ్ ప్రోత్సాహం కల్పించారు. విద్యార్థుల భవిష్యత్తుకు విద్యే ప్రధాన ఆధారమని, ఆర్థిక పరిస్థితులు చదువుకు ఆటంకంగా మారకూడదనే ఉద్దేశంతో విద్యా సామగ్రి పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించి తార్నాకతో పాటు దేశానికి గర్వకారణంగా నిలవాలని శ్రీరామ్ ఆకాంక్షించారు. అనంతరం 'తార్నాక సేవా-25' లో భాగంగా 9వ, 10వ సేవా కార్యక్రమాలుగా ఉచిత ఆరోగ్య, కంటి వైద్య శిబిరాలను నిర్వహించనున్నారు. శ్రీరామ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న శిబిరాల్లో స్థానికులకు ఉచిత ఆరోగ్య పరీక్షలు, కంటి పరీక్షలు నిర్వహిస్తారు. అవసరమైన వారికి ఉచిత కళ్లద్దాలు అందించే ఏర్పాట్లు చేశారు. ముఖ్యంగా వృద్ధులు, కంటి సమస్యలతో బాధపడుతున్న వారు ఈ అవకాశాన్ని వినియోగించుకునేలా కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యంపై అవగాహన పెంచడం, అవసరమైన వారికి వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావడం తన సేవా కార్యక్రమాల ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రతి కుటుంబం ఆరోగ్యంగా ఉండాలని, వృద్ధులకు మెరుగైన కంటి చూపు అందాలనే ఉద్దేశంతో ఉచిత వైద్య, కంటి పరీక్షల కార్యక్రమాలను చేపట్టినట్లు పేర్కొన్నారు. ప్రజలు ఎలాంటి నిర్లక్ష్యం చేయకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రజాసేవా స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని తార్నాక ప్రజలకు నిరంతరం సేవలు అందించాలనే సంకల్పంతో 'తార్నాక సేవా-25' ను రూపొందించినట్లు శ్రీరామ్ తెలిపారు. మొత్తం 25 సేవా కార్యక్రమాలను నిర్వహించే లక్ష్యంతో ఇప్పటికే పలు కార్యక్రమాలను పూర్తి చేశామని, మిగిలిన కార్యక్రమాలను కూడా దశలవారీగా కొనసాగిస్తామని చెప్పారు. విద్యార్థులకు విద్యా సహాయం, ప్రజలకు ఆరోగ్య సేవలు అందించడం ద్వారా సామాజిక బాధ్యతను నిర్వర్తించేందుకు కృషి చేస్తున్నట్లు శ్రీరామ్ పేర్కొన్నారు. తార్నాక ప్రజలు సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని, ఉచిత ఆరోగ్య, కంటి వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు.

# పారిశుద్ధ్య కార్మికులపై నిర్లక్ష్యం ఇంకెన్నాళ్లు?

**శానిటరీ కిట్లు, రక్షణ పరికరాలు అందించాలి.. వేతనాలు పెంచాలని డిమాండ్.**

**అనంతపురం, సెప్టెంబర్ 25, జనసముద్రం న్యూస్:**

ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు ప్రతిరోజూ అపరిశుభ్ర వాతావరణంలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను అధికారులు వెంటనే పరిష్కరించాలని ఏ యు టి సి, యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు డిమాండ్ చేశారు.. గ్రామాలు, పట్టణాలను పరిశుభ్రంగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తున్న కార్మికులకు కనీస భద్రతా సౌకర్యాలు కల్పించకపోవడం ఆందోళన కలిగిస్తోంది. చెత్త, మురుగునీరు, దుర్వాసన మధ్య విధులు నిర్వహించే కార్మికులకు సానిటరీ కిట్లు, గ్లౌజులు, మాస్కులు, రక్షణ బూట్లు తదితర భద్రతా సామగ్రిని క్రమం తప్పకుండా అందించాలని కోరుతున్నారు. రక్షణ పరికరాలు లేకుండా విధులు నిర్వహించడం వల్ల కార్మికుల ఆరోగ్యానికి ముప్పు ఏర్పడే అవకాశం ఉందని పేర్కొంటున్నారు.

అదేవిధంగా పెరుగుతున్న నిత్యావసర ధరలకు అనుగుణంగా పారిశుద్ధ్య కార్మికుల వేతనాలను పెంచాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రజల ఆరోగ్యం కోసం శ్రమిస్తున్న కార్మికుల సంక్షేమాన్ని అధికారులు విస్మరించకూడదని, తక్షణమే ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. పారిశుద్ధ్య కార్మికులకు గౌరవప్రదమైన వేతనం, భద్రతా పరికరాలు, శనిటరీ కిట్లు, దుస్తులు, అందేలా చర్యలు తీసుకోవాలని కార్మికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# నెహ్రూనగర్, కోనంపేట కేంద్రాలలో అంగన్వాడి పోషణ ఉత్సవ్ కార్యక్రమం

**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 25**






అక్కిరెడ్డిపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని నెహ్రు నగర్ అంగన్వాడి కేంద్రంలో సూపర్వైజర్ రూపాలక్ష్మీ ఆధ్వర్యంలో కోనంపేట అంగన్వాడి కేంద్రం సూపెర్వైజర్ హుసేనమ్మ ఆధ్వర్యంలో అంగన్వాడీ పోషణ ఉత్సవ్ కార్యక్రమంను నిర్వహించడం జరిగినది పోషణ ఉత్సవ్ సెప్టెంబర్ 25 నుంచి అక్టోబర్ 7తారీకు వరకు ఈ కార్యక్రమం నిర్వహించబడతాయని సూపర్వైజర్ రూపా లక్ష్మిహుసేనమ్మ తెలియజేశారు ఈ కార్యక్రమంలో భాగంగా నిర్వహించాల్సిన సేవలు అంగన్వాడీ కార్యకర్త గర్భిణీలకు, బలితాలకు, చిన్నపిల్లకు ఎలాంటి పోషణ ఇవ్వాలి 3 నెలల నుండి 3 సంవత్సరాల చిన్నారులకు అలాగే 3 సంవత్సరాల నుండి 5 సంవత్సరాలపిల్లలకు ఎలాంటి పోషణ ఇవ్వాలో తెలియజేసారు అంగన్వాడీ కేంద్రాలలో పిల్లల వివరాలు కొత్తగా వచ్చే గర్భిణీలా లిస్ట్ నమోదు చేయాలి పిల్లల ఎత్తు, బరువులు, కొలతల ను ఎప్పటికప్పుడు పోషణ యాప్ లో నమోదు చేయాలనీ సూపెర్వైజర్స్ తెలియజేసారు మెనూ చార్ట్ గురించి లబ్ది దారులకు వివరించారు ఈ కార్యక్రంలో అంగన్ వాడి కార్యకర్తలు గంట లక్ష్మిదేవి, నాగమణి, అంగన్వాడీ సహాయకురాళ్లు అనిషా, రామలక్ష్మి, గర్భిణీలు, పిల్లలు తల్లులు,, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

# భారీ వర్షాలకు ఇల్లు కూలి కుటుంబం నిరాశ్రయం

**ప్రభుత్వం తక్షణ సాయం అందించాలని బాధితుల విజ్ఞప్తి**

**జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్.తేది సెప్టెంబర్ 25**



అల్లూరి జిల్లా కొయ్యూరు మండలం చిట్టెంపాడు పంచాయతీ గోపవరం గ్రామంలో భారీ వర్షాల కారణంగా ఓ ఇల్లు పూర్తిగా కూలిపోయింది. గ్రామానికి చెందిన గుమ్మ కృష్ణబాబు, ఆయన భార్య సులోచన నివాసముంటున్న ఇల్లు తుఫాను ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిని మంటి గోడలు కూలిపోయాయి. ఇంట్లో ఇద్దరు చిన్నపిల్లలు ఉన్నప్పటికీ అదృష్టవశాత్తు ఇల్లు కూలిన సమయంలో ఎవరూ ఇంట్లో లేకపోవడంతో ఎలాంటి ప్రాణనష్టం, గాయాలు సంభవించలేదు. అయితే ఒక్కసారిగా ఇల్లు కూలిపోవడంతో కుటుంబ సభ్యులు భయభ్రాంతులకు గురయ్యారు. ఇల్లు పూర్తిగా కూలిపోవడంతో ప్రస్తుతం ఇద్దరు చిన్నపిల్లలతో కలిసి ఎక్కడ తలదాచుకోవాలో తెలియని పరిస్థితి ఏర్పడిందని బాధిత కుటుంబం ఆవేదన వ్యక్తం చేసింది. తమ పరిస్థితిని అధికారులు పరిశీలించి తక్షణమే సహాయక చర్యలు చేపట్టాలని వారు కోరుతున్నారు.

# కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతోత్సవ కమిటి కో-కన్వీనర్ గా :- పున్న దినేష్



**జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 25: డిండి :-**

హైదరాబాదులోని రవీంద్రభారతిలో సెప్టెంబర్ 27న స్వాతంత్ర్య సమరయోధుడు ఆచార్య శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి ఉత్సవాలు జరగనున్నాయి. ఈ జయంతోత్సవ 2026 కమిటీకి నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండల కేంద్రానికి చెందిన పున్న దినేష్ కో-కన్వీనర్‌గా నియమితులైనట్లు ఆయన శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా దినేష్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ బాధ్యత అప్పగించిన తెలంగాణ పద్మశాలి కో-ఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ గూడూరు శ్రీనివాస్ కి పున్న దినేష్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాల సాధనకు, పద్మశాలి సమాజ అభివృద్ధికి తన వంతు ఎల్లప్పుడూ కృషి చేస్తానని పున్న దినేష్ వెల్లడించారు.

# ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి నేటి పర్యటన షెడ్యూల్ వివరాలు



**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల, సెప్టెంబర్ 25**

మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి నేడు 26.9.2026 అనగా శనివారం ఉదయం 8 గంటలకు మాచర్ల పట్టణంలోని 6,7,8,9,10,11వ వార్డుల్లో పర్యటిస్తారు. అనంతరం ఉదయం 11 గంటలకు మాచర్ల పట్టణంలోని గుంటూరు రోడ్డులో చెన్నకేశవ కాలనీ వద్ద నూతనంగా ఏర్పాటు చేస్తున్న లోటస్ హీరో షోరూం ప్రారంభోత్సవంలో పాల్గొంటారు. ఉదయం 11గం.30 ని.లకు మున్సిపల్ ఆఫీస్ లో పర్మినెంట్ మున్సిపల్ వర్కర్లకు మున్సిపల్ శాఖ అందించే నూతన యూనిఫామ్స్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారు. సాయంత్రం 4 గంటలకు మాచర్ల పట్టణంలోని 26,27,28,29,31వ వార్డుల్లో పర్యటిస్తారని మాచర్ల శాసన సభ్యుల వారి కార్యాలయం తెలియజేసింది.

# ఈ నెల 28న అట్టహాసంగా ప్రారంభం కానున్న గోపవరం 220 కెవి విద్యుత్ కేంద్రం.



**జనసముద్రం న్యూస్ ప్రతినిధి పండు బాబు**
**ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గం సెప్టెంబర్ 25:**

కైకలూరు మండలం వరహాపట్నం గ్రామములో గవర్నమెంట్ అస్యూరెన్స్ కమిటీ చైర్మన్ కైకలూరు నియోజకవర్గ శాసనసభ్యులు డా. కామినేని శ్రీనివాస్ వారి నివాసం వద్ద మాట్లాడుతు ఈ నెల 28వ తేదీన గోపవరం గ్రామములో నూతనంగా నిర్మించిన 220కెవి విద్యుత్ కేంద్రాన్ని వైభవోపేతంగా ప్రారంభిస్తామని తెలియజేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ , ఏపీసీపీడీసీల్ సీఎండీ పుల్లారెడ్డి విచేస్తున్నారని తెలియజేసారు. అలాగే విద్యుత్ కేంద్రం ఏర్పాటుతో గృహ, రైతాంగం ఎదురుకుంటున్న సమమస్యలు పూర్తి స్థాయిలో తొలగిపోనున్నాయి అని అన్నారు. ఈ విద్యుత్ కేంద్రానికి ఆయువు పట్టుగా ఉన్న 220కెవి ట్రాన్స్ఫార్మర్ ను విద్యుత్ శాఖ అధికారులు 12 రోజులపాటు శ్రమించి అనంతపురం నుంచి ఇక్కడికి రవాణా చేసారని అందుకు విద్యుత్ శాఖ అధికారులందరికి అభినందనలు తెలియజేసారు. కావున అందరు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలనీ పిలుపు నిచ్చారు.

# పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా.. ఘన నివాళులు అర్పించిన బీజేపీ నేతలు





**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల, సెప్టెంబర్ 25 :**

భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకుల్లో ప్రముఖులు, ఏకాత్మ మానవతావాద సిద్ధాంతాన్ని ప్రతిపాదించిన మహనీయుడు పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా.. శుక్రవారం మాచర్ల పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో బీజేపీ నేతలు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన దేశానికి అందించిన సేవలను, పార్టీ కోసం చేసిన కృషిని స్మరించుకున్నారు. పేదలు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా ఆయన చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాచర్ల పట్టణ బీజేపీ అధ్యక్షులు ఓర్సు క్రాంతి కుమార్, బీజేపీ సీనియర్ నాయకులు బొగ్గవరపు మస్తాన్ రావు, పట్టణ ప్రధాన కార్యదర్శి ఏచూరి సురేష్ బాబు, ఉపాధ్యక్షులు రమావత్ శివకోటయ్య నాయక్, వరకవి నాగరాజు బీజేపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొని పండిట్ దీన్‌దయాళ్ఉపాధ్యాయకు ఘనంగా నివాళులర్పించారు.

# వర్షాలతో అధ్వానంగా మారిన మట్టి రోడ్డు

## శాశ్వత బీటీ రోడ్డు మంజూరు చేయాలని కమలపురం-జాంగూడ గ్రామస్తుల విజ్ఞప్తి



**అనంతగిరి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్: 25**

వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలంలోని పలు గ్రామాల మట్టి రహదారులు అధ్వానంగా మారాయి. ఎగువ శోభ గ్రామ పంచాయతీ పరిధిలోని కమలాపురంజాముగుడ మీదుగా ఎగువ శోభ గ్రామ పంచాయతీకి వెళ్లే మట్టి రహదారి పలుచోట్ల వర్షపు నీటికి కోతకు గురై బురదమయంగా మారింది.

దీంతో స్థానిక గిరిజన ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనాలపై ప్రయాణించడం కష్టంగా మారడంతో పాటు, కొన్ని ప్రాంతాల్లో కాలినడకన వెళ్లేందుకు కూడా అడుగు వేసి అడుగు తీయలేని పరిస్థితి నెలకొంది.

కమలాపురం నుంచి అనంతగిరి ప్రధాన రహదారిలోని మర్రిగుడ జంక్షన్ వరకు సుమారు రెండు కిలోమీటర్ల మేర రహదారిని అభివృద్ధి చేస్తే, పరిసర గ్రామాల ప్రజలకు మండల కేంద్రానికి రాకపోకలు మరింత సులభతరం అవుతాయని గ్రామస్తులు తెలిపారు.

వర్షాకాలంలో మట్టి రోడ్ల పరిస్థితి ప్రతిసారీ ఇబ్బందికరంగా మారుతున్న నేపథ్యంలో, కూటమి ప్రభుత్వం, సంబంధిత అధికారులు ఈ ప్రాంత ప్రజల రవాణా సమస్యను పరిశీలించి, 'అడవి తల్లి బాట' వంటి రహదారి అభివృద్ధి కార్యక్రమాల ద్వారా శాశ్వత బీటీ రహదారి మంజూరుకు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు.

శాశ్వత రహదారి సదుపాయం కల్పిస్తే విద్య, వైద్యం, నిత్యావసర సరుకులు, వ్యవసాయ అవసరాల కోసం గ్రామాల నుంచి మండల కేంద్రానికి వెళ్లే ప్రజలకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని వారు పేర్కొన్నారు.

ఈ సమస్యను జనసేన పార్టీ అనంతగిరి మండల ఐటీ ఇంచార్జి సాగర మధు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.

# గణేష్ నిమజ్జనం శోభాయాత్ర లో పాల్గొన్న కంభంపాటి అనిల్



**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల పట్టణం, సెప్టెంబర్ 25;**

మాచర్ల పట్టణంలో ఏర్పాటు చేసిన వినాయకుడి విగ్రహం నిమజ్జన కార్యక్రమంలో మాచర్ల పట్టణ టీడీపీ సీనియర్ నాయకులు కంభంపాటి అనిల్ కుమార్ పాల్గొని, స్వామి వారిని స్మరించుకుంటూ, విగ్రహం ముందు కొబ్బరికాయ కొట్టి దణ్ణం పెట్టుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొని కుంకుమ చల్లుకుంటూ, నృత్యాలు చేస్తూ సందడి చేశారు.

# నర్సరావుపేట మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి

## డి టి కి మోమోరాండం అందజేత



**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, నర్సరావుపేట, సెప్టెంబర్ 25:**

పల్నాడు జిల్లా నర్సరావుపేట తాసిల్దార్ కార్యాలయం వద్ద శుక్రవారం ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మరియు వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో డీటీ కి, నరసరావుపేట మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని, వ్యవసాయ కూలీలకి పని కల్పించాలని డిమాండ్ చేస్తూ డిటి కి మెమోరాండం ఇవ్వడం జరిగింది.

వలస కార్మికులను అరికట్టాలని, నరసరావుపేట మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని, అదేవిధంగా అధిక ధరలు అరికట్టాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాన్ని అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల్ని విడనాడాలని కోరుతూ మెమోరాండం సమర్పించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కార్యదర్శి చేపూరి నాగేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వైదన్ వెంకట్ మరియు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు మహంకాళి సుబ్బారావు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మేకపోతులు నాగేశ్వరావు, ఏఐటీయూసీ జిల్లా నాయకులు ఉప్పలపాటి రంగయ్య, వ్యవసాయ కార్మికసంఘంనాయకులుజమ్మలగుడి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# 100 పడకల ఆసుపత్రిలో లీకేజీలు

## సిబ్బంది కొరతతో రోగులకు ఇబ్బందులు: సీపీఎం




**మధిర, సెప్టెంబర్ 25: జనవాడి న్యూస్**

మధిర: కోట్లాది రూపాయలతో నిర్మించిన మధిర 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రారంభించిన ఏడాదిలోపే లీకేజీలు ఏర్పడటంపై సీపీఎం నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు.

ఇటీవల కురిసిన వర్షానికి ఆసుపత్రి భవనంతో పాటు ప్రాంగణంలో నీరు నిలిచిందని తెలిపారు. సీపీఎం డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు మాట్లాడుతూ.. రూ.34 కోట్లతో నిర్మించిన ఆసుపత్రిలో పూర్తిస్థాయి సౌకర్యాలు, వైద్య సిబ్బంది అందుబాటులో లేరన్నారు. 54 మంది వైద్యులు ఉండాల్సి ఉండగా 19 మంది మాత్రమే ఉన్నారని, నర్సింగ్ సిబ్బంది కొరత కూడా తీవ్రంగా ఉందన్నారు. మూడు ఆపరేషన్ థియేటర్లలో ఒకటి మాత్రమే పనిచేస్తోందని, గైనకాలజిస్టులు లేక గర్భిణులను ఖమ్మం ఆసుపత్రికి రిఫర్ చేయాల్సి వస్తోందని పేర్కొన్నారు.

ఆసుపత్రి భవనంలోని లీకేజీలపై అధికారులు విచారణ చేపట్టి నాణ్యతా లోపాలను సరిచేయాలని, అవసరమైన వైద్య పరికరాలు, సిబ్బందిని వెంటనే సమకూర్చాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించకపోతే ప్రజలను సమీకరించిఆందోళనచేపడతామనిహెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు శీలం నరసింహారావు, పడకంటి మురళి, మందా సైదులు, పాపినేని రామనర్సయ్య, తేలప్రోలు రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# తుఫాను ధాటికి కూలిన పెంకుటిల్లు

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన జనసేన పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గుజ్జెల మంగళ





**అనంతగిరి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్: 25**

తుఫాను ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాలు, బలమైన గాలుల కారణంగా అనంతగిరి మండలంలోనిపలుప్రాంతాల్లోనష్టంచోటుచేసుకుంది. మండల పరిధిలోని కొండిబ పంచాయతీ సాడ గ్రామంలో జన్ని కొండప్ప కుమార్తె రాములమ్మ నివాసం ఉంటున్న పెంకుటిల్లు వర్షాలు, ఈదురుగాలుల ధాటికి పూర్తిగా కూలిపోయింది.

ఈ విషయం తెలుసుకున్న జనసేన పార్టీ అనంతగిరి మండల అధ్యక్షులు చిట్టం మురళి సూచనల మేరకు, మండల ప్రధాన కార్యదర్శి గుజ్జెల మంగళ శుక్రవారం సాడ గ్రామానికి వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.

కూలిపోయిన ఇంటిని పరిశీలించి, కుటుంబ సభ్యులతోమాట్లాడివారిపరిస్థితిని తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా గుజ్జెల మంగళ బాధిత కుటుంబానికి ధైర్యం చెబుతూ, కూటమి ప్రభుత్వం ప్రజల కష్టాల్లో అండగా నిలుస్తోందని, ప్రభుత్వం తరఫున అవసరమైన సహాయం అందేలాసంబంధితఅధికారుల దృష్టికితీసుకెళ్తామని భరోసా ఇచ్చారు. అధైర్యపడవద్దని, తుఫాను కారణంగా నష్టపోయిన ప్రతి కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు.

గుజ్జెల మంగళ మాట్లాడుతూ..

తుఫాను ప్రభావంతో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు, బలమైన గాలుల కారణంగా పేద కుటుంబాలు, రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. సాడ గ్రామంలో రాములమ్మ కుటుంబం నివాసం పూర్తిగా దెబ్బతినడం బాధాకరమని, ప్రభుత్వ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి నష్టాన్ని నమోదు చేసి, అర్హత మేరకు ప్రభుత్వ సహాయాన్ని అందించాలని కోరారు.

అలాగే రాములమ్మ కుటుంబానికి పక్కా ఇల్లు మంజూరయ్యేలా సంబంధిత అధికారుల దృష్టికి విషయం తీసుకెళ్లి, అవసరమైన సహాయం అందించేందుకు జనసేన పార్టీ తరఫున కూడా సహకరిస్తామని తెలిపారు. తుఫాను కారణంగా నష్టపోయిన కుటుంబాల వివరాలను అధికారులు సేకరించి, ప్రభుత్వ నిబంధనల ప్రకారం వారికి తగిన సహాయం అందించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు మజ్జి అప్పలరాజు, ఉపాధ్యాయుడు పంచాడి జగన్, గ్రామస్తులు మోహన్, జగన్, అప్పలస్వామి, వసంత్, పెంటలతో పాటు పలువురు జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సెయింట్ జాన్ స్కూల్ బస్సు రూట్ మార్చండి సార్.

- బస్సు రాకతో పగులుతున్న పంచాయతీ నీటి పైపులు, వృధాగా పోతున్న నీరు
- ఎన్టీఆర్ విగ్రహం నుంచి అంకాలమ్మ గుడి వరకు బస్సు రాకతో తీవ్ర ఇబ్బందులు
- అధికారులు, స్కూల్ యాజమాన్యం వెంటనే స్పందించాలని స్థానికుల డిమాండ్




**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, కారంపూడి, సెప్టెంబర్ 25 ;**

ఎన్టీఆర్ విగ్రహం నుంచి అంకాలమ్మ గుడి వరకు ఉన్న మార్గంలో సెయింట్ జాన్ స్కూల్ బస్సు రాకపోకల కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనిఆ మార్గంలోని దుకాణదారులు, నివాసితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బస్సు వచ్చిన సమయంలో రహదారిపై ట్రాఫిక్ పెరిగి నడిచే వారు, ద్విచక్ర వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.

ముఖ్యంగా చిన్నపిల్లలు రోడ్డు దాటే సమయంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని, దుకాణాల వద్దకు వెళ్లే కొనుగోలుదారులకు కూడా రాకపోకలు కష్టంగామారుతున్నాయనిస్థానికులు చెబుతున్నారు. బస్సు రాకపోకల సమయంలో రహదారి ఇరుకుగా మారడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడుతోందని తెలిపారు.

అదేవిధంగా ఈ మార్గంలో పంచాయతీకి చెందిన నీటిపైపులు తరచూ దెబ్బతిని పగిలిపోతున్నాయని, దీంతో నీరు వృధాగా పోతున్న పరిస్థితులు ఏర్పడుతున్నాయని స్థానికులు పేర్కొంటున్నారు.

ఈ సమస్య పై పంచాయతీ అధికారులను వివరణ కోరగా..స్కూల్ బస్సును ఈ మార్గంలోకి రాకుండా చూడాలని వారు సూచించినట్లు స్థానికులు చెబుతున్నారు.

ఎన్టీఆర్ విగ్రహం వద్ద నుంచి చెక్‌పోస్ట్ వరకు వెళ్లి, అక్కడి నుంచి అంకాలమ్మ గుడి ఆర్చ్ మార్గం ద్వారా బస్సును అంకాలమ్మ గుడి సమీపానికి తీసుకెళ్లేలాప్రత్యామ్నాయ మార్గాన్ని పరిశీలించాలని స్థానికులు సూచిస్తున్నారు. ప్రజల రాకపోకలు, చిన్నారుల భద్రత, దుకాణదారుల ఇబ్బందులు, పంచాయతీ నీటి పైపుల సమస్యలను దృష్టిలో పెట్టుకొని సెయింట్ జాన్ స్కూల్ యాజమాన్యం వెంటనే బస్సు రూట్‌ను మార్చాలని, సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# ఉపాధ్యాయులుపై దాడి చేసిన వారిపైన చర్యలు తీసుకోవాలి

## ఉపాధ్యాయులు ఆధ్వర్యంలో యర్రగుంటలో నిరసన కార్యక్రమం..



**కుందుర్పి సెప్టెంబర్, 25, జనసముద్రం న్యూస్ :**

విజయవాడ శాప్ కార్యాలయం వద్ద సోమవారం రోజున ఉపాధ్యాయులపైన దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులు ప్రభుత్వంను డిమాండ్ చేశారు.

విజయవాడలోని శాప్ కార్యాలయం వద్ద మెగా డీఎస్సీ 2025 స్పోర్ట్స్ కోట ఉపాధ్యాయులపై జరిగిన భౌతిక దాడిని నిరసిస్తూ బుధవారం

మండల పరిధిలోని యర్రగుంట గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఉపాధ్యాయనీ, ఉపాధ్యాయులు ఆధ్వర్యంలో పాఠశాల భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేసిన కార్యక్రమం చేపట్టారు. వారితో పాటు అనంతపురం జిల్లా యన్,టి,ఎ , అధ్యక్షుడు పతకమురి ,శ్రీనివాసులు, మెగా డీఎస్సీ వారిపై జరిగిన భౌతిక దాడులను తీవ్రంగా ఖండిస్తూ నిరసన తెలియజేశారు. తద్వారా

ఈ దాడులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులపై దాడి చేయాలంటే భయపడే విధంగా కఠినమైన చట్టాలు తీసుకురావాలని కోరారు. నోబుల్ టీచర్స్ అసోసియేషన్ తరఫున ఈ దాడి పైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి కూడా విజ్ఞప్తి చేయడం జరిగిందని ఉపాధ్యాయులు తెలిపారు.

## డొక్కా మాణిక్యవరప్రసాద్ ని కలిసిన...

### అమరావతి పార్టీ ఉపాధ్యక్షులు, నవ్యాంధ్ర దళిత బహుజన సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు



**జనసముద్రంన్యూస్, సెప్టెంబర్ 25;**
ఏపీ మాజీ మంత్రి డొక్కా మాణిక్యవరప్రసాద్ ని అమరావతి పార్టీ ఉపాధ్యక్షులు శికాపల్లి శరత్ బాబు, నవ్యాంధ్ర దళిత బహుజన సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు డొక్కా జార్జి శుక్రవారం మర్యాదపూర్వకంగా కలవటం జరిగింది.

## ద్వారకాతిరుమలలో రోడ్డుపైకి మురుగునీరు.. వాహనదారుల అవస్థలు

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా సెప్టెంబర్ 25 ద్వారకాతిరుమల**
ద్వారకాతిరుమల టీటీడీ కాంప్లెక్స్ సమీపంలోని ప్రధాన రహదారిపై మురుగు కాలువ పొంగి ప్రవహిస్తోంది. మురుగునీరు రహదారిపై నిలిచిపోవడంతో ప్రయాణికులు, భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ఈ రహదారిపై ఇప్పటికే చిన్న చిన్న గుంతలు ఉండగా, నీరు నిలిచిపోవడంతో అవి కనిపించడం లేదు. దీంతో ద్విచక్ర వాహనదారులు గుంతల్లో పడి ప్రమాదాలకు గురవుతున్నారు. మురుగునీరు పోవడానికి సరైన దారి లేకపోవడమే ఇందుకు కారణమని స్థానికులు వాపోతున్నారు.వర్షానికి తోడు రోడ్డుపై మురుగు నిలవడంతో దుర్వాసన వెదజల్లుతోంది. అధికారులు వెంటనే స్పందించి కాలువలను శుభ్రం చేయించి, గుంతలను పూడ్చాలని గ్రామస్తులు కోరుతున్నారు.



ద్వారకాతిరుమల ప్రధాన రహదారిపై పొంగి ప్రవహిస్తున్న మురుగునీరు - నీటిలోనే ప్రయాణం సాగిస్తున్న వాహనదారులు

## లాస్ట్ బెంచ్ డైరీతో విద్యార్థుల్లో విలువలపై అవగాహన కార్యక్రమం



**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 25**
అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గం లక్కిరెడ్డిపల్లి మండలం శ్రీ మనీషా విద్యానికేతన్ హైస్కూల్ లో 'లాస్ట్ బెంచ్ డైరీ' చిత్ర బృందం శుక్రవారము అవగాహన కార్యక్రమం నిర్వహించింది. సినిమా ప్రమోషన్‌లో భాగంగా నిర్మాత రూపశ్రీ, కథస్క్రీన్‌ప్లేదర్శకుడు చంద్రమౌళి, కథానాయకుడు శివరామశాస్త్రి అలియాస్ కొలిమి పకీరయ్య, పాఠశాల కరస్పాండెంట్ చైతన్య రెడ్డి విద్యార్థులతో మాట్లాడాతూ...
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు మార్కులతో పాటు విలువలు, క్రమశిక్షణ, బాధ్యత, సంస్కారాన్ని అలవర్చుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు, గురువుల పట్ల గౌరవం కలిగి ఉండాలని, సమాజం పట్ల బాధ్యతగా మెలగాలని తెలిపారు. నేటి బాలలే రేపటి దేశ భవిష్యత్ పౌరులని పేర్కొన్నారు.
'మై స్కూల్‌మై ప్రైడ్' భావన ఆధారంగా విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల బాధ్యతలు, విద్యతో కూడిన విలువలను తెలియజేసే విధంగా 'లాస్ట్ బెంచ్ డైరీ' చలన చిత్రాన్ని రూపొందించినట్లు చిత్ర బృందం తెలిపింది. కుటుంబ సమేతంగా చూడదగ్గ చిత్రంగా రూపొందించిన ఈ సినిమాను తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఆదరించాలని కోరారు.
కార్యక్రమంలో శ్రీ మనీషా విద్యానికేతన్ డైరెక్టర్ షైనీ పాఠశాల కరస్పాండెంట్ చైతన్య రెడ్డి ,ప్రధానోపాధ్యాయులు ఇమామ్ ఖాసీం,ఉపాద్యాయునియులు ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు,తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారంతో సంపూర్ణ ఎదుగుదల





**జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 25 పుల్లల చెరువు.**
పుల్లల చెరువు మండల కేంద్రంలోని ఓబీసీ అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం అంగన్‌వాడీ ఉత్సవ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అంగన్‌వాడీ కార్యకర్త బేబీ రాణి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సూపర్‌వైజర్ కె.వి. సుబ్బమ్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా చిన్నారులకు ఆటలు, పాటలు, కథలు, వివిధ అభ్యాస కార్యక్రమాలను నిర్వహించి వారిలోని ప్రతిభను వెలికితీశారు.ఈ సందర్భంగా సూపర్‌వైజర్ కె.వి. సుబ్బమ్మ మాట్లాడుతూఈ ప్రోగ్రాం 2 సెక్టార్లు జరుగుతుందని, ముందు పుల్లలచెరువు సెక్టార్ 25-9-2026నుండి28-9-2026,అలాగే1-10-2026 నుండి3-10-2026 నాయుడుపాలెం సెక్టర్ లో జరుగుతాయని ఆమె తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు పౌష్టికాహారం అందించడంతో పాటు ప్రీ-స్కూల్ విద్య, ఆరోగ్య సంరక్షణ, పరిశుభ్రత, వ్యక్తిగత అలవాట్లపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. చిన్నారుల శారీరక, మానసిక, సామాజిక వికాసానికి అంగన్‌వాడీ కేంద్రాలు కీలకంగా పనిచేస్తున్నాయని పేర్కొన్నారు.గర్భిణులు, బాలింతలు, ఐదేళ్లలోపు చిన్నారులకు పౌష్టికాహారం, ఆరోగ్య పరిరక్షణపై తల్లులకు అవగాహన కల్పించారు. పిల్లల ఆహారం, ఆరోగ్యం, విద్య విషయంలో తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. చిన్నారులకు ప్రతిరోజూ సమతుల్యమైన పౌష్టికాహారం అందించడం ద్వారా ఆరోగ్యవంతమైన ఎదుగుదలకు దోహదపడుతుందని తెలిపారు.
అనంతరం అంగన్‌వాడీ కేంద్రంలో తల్లులను సన్మానించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ ఆయా, ఆశా వర్కర్లు, తల్లులు, చిన్నారులు పాల్గొన్నారు.

## ఘనంగా పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు.



**కుక్కునూరు, ది. 25 సెప్టెంబర్ 2026, జనసముద్రం ప్రతినిధి**
కుక్కునూరు మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ధార్మిక సెల్ జిల్లా కో కన్వీనర్ వాడపల్లి లక్ష్మణాచార్యులు ఆధ్వర్యంలో పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. వారి జయంతిని పురస్కరించుకొని లక్ష్మణచార్యులు మాట్లాడుతూ, అంతిమ లబ్ధిదారుడికి కూడా అన్ని పథకాలు, అభివృద్ధి ఫలాలు అందాలి అని పండిట్ జి ఎంతగానో కృషి చేశారని, ఆయన కృషికి గుర్తుగా భారత ప్రభుత్వం ఆయన జయంతిని అంత్యోదయ దివాస్ గా జరుపుకోవడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కుకునూరు మండల భారతీయ జనతా పార్టీ ప్రధాన కార్యదర్శి బాల మణికంఠ, తదితర మండల నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## భీమవరంలోని అన్ని ప్రభుత్వ శాఖలుండేలా ఇంటిగ్రేటెడ్ కాంప్లెక్స్

- భీమవరంలో జిల్లా పరిషత్ నూతన కార్యాలయం ప్రారంభం
- 30 మంది సిబ్బందితో పంచాయతీ రాజ్ కార్యాలయం ఏర్పాటు
- ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ నాగరాణి
- నేటి నుంచే ప్రారంభమైన నూతన జెడ్పీ పాలన .. కలెక్టర్ నాగరాణి, ఎమ్మెల్యే అంజిబాబు, డిప్యూటీ స్పీకర్ రఘురామ







**భీమవరం సెప్టెంబర్ 25**
**జనసముద్రం పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి**
పశ్చిమ గోదావరి జిల్లా ప్రజల సౌలభ్యం కోసం భీమవరం హెడ్ క్వార్టర్ గా నూతన జిల్లా పరిషత్ కార్యాలయాన్ని శుక్రవారం భీమవరం పాత బస్టాండ్ వద్ద పంచాయతీ రాజ్ కార్యాలయం మొదటి అంతస్తులో రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు), జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ప్రారంభించారు.

**ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ**
జెడ్పీ కార్యాలయంతోపాటు జిల్లా హెడ్ క్వార్టర్ లోని అన్ని ప్రభుత్వ శాఖలు ఒకే చోట ఇంటిగ్రేటెడ్ ఆఫీస్ కాంప్లెక్స్ లో ఉండేలా 20 నుండి 25 ఎకరాల స్థలాన్ని సేకరించేందుకు స్థానికంగా సహాయం అందిస్తామని భరోసా ఇచ్చారు. భీమవరం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ కార్యాలయ ఏర్పాటుకు కూడా కలెక్టర్ చొరవ చూపాలని కోరారు. గతంలో జిల్లా శివారు ప్రాంతాలైన పేరుపాలెం వంటి గ్రామాల ప్రజలు ఏలూరు జిల్లా పరిషత్ కార్యాలయంకు వెళ్లాలంటే ఇబ్బంది పడేవారని, ఇప్పుడు భీమవరంలో జెడ్పి ఏర్పాటు కావడం వల్ల కేవలం 30 నిమిషాల నుండి గంట వ్యవధిలోనే జెడ్పీ సేవలు అందుతాయని వివరించారు. జిల్లా కలెక్టర్ పని తీరుపై రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక ప్రశంసలు కురిపించారని, జిల్లా ప్రగతికి సంబంధించిన ఏ ఫైల్ అయినా ఆలస్యం కాకుండా తక్షణమే పరిశీలించి ఆమోదం తెలిపే సమర్థురాలైన కలెక్టర్ అక్కడ ఉన్నారని ఆమె సేవలను కొనియాడారు.
ఆమె సమర్థవంతమైన నాయకత్వంలో పశ్చిమ గోదావరి జిల్లా అన్ని రంగాలలో చక్కటి అభివృద్ధి పథంలో దూసుకుపోతోందన్నారు.

**జిల్లా కలెక్టర్ నాగరాణి మాట్లాడుతూ**
జిల్లాల విభజన జరిగి నాలుగున్నర ఏళ్లు గడిచినా ఇప్పటివరకు జిల్లా పరిషత్ కార్యాలయం ఏలూరులోనే ఉమ్మడిగా కొనసాగిందని, నేడు భీమవరంలో నూతన జెడ్పీ ఏర్పాటు కావడం జిల్లా అభివృద్ధికి శుభసూచకమన్నారు.
ఈ కార్యాలయానికి 30 మంది సిబ్బందిని నియమించామని, వీరంతా అధికారులకు, ప్రజా ప్రతినిధులకు ప్రజలకు అందుబాటులో ఉండేలా వెంటనే తమ నివాసాలను కుటుంబ సమేతంగా భీమవరానికి మార్చుకోవాలని ఆదేశించారు. అధికారులు సమన్వయంతో పనిచేసి జిల్లాను మరింత అభివృద్ధి పథంలో నడిపించాలని ఆకాంక్షించారు.
జిల్లా పరిషత్ నిధులతో అభివృద్ధిలో ఉన్న పశ్చిమగోదావరి జిల్లాను మరింతగా అభివృద్ధి చేసేందుకు తోడ్పడుతుందన్నారు.

**డిప్యూటీ స్పీకర్ కనుమూరి రఘురామ కృష్ణంరాజు మాట్లాడుతూ**
99 ఏళ్ల క్రితం ప్రారంభమైన ఉమ్మడి జెడ్పీ ఇప్పుడు విభజన జరిగి భీమవరానికి రావడం సంతోషకరమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా నేటి నుండి 28 కొత్త జిల్లా పరిషత్లు అందుబాటులోకి వచ్చాయని, భీమవరంలో జెడ్పీ శాశ్వత భవన నిర్మాణానికి వీలుగా రాబోయే మూడు నెలల లోపు స్థల సేకరణ పూర్తి చేసి శంకుస్థాపన చేసేలా కలెక్టర్ ప్రత్యేక చొరవ చూపాలన్నారు.

**ఉంగుటూరు ఎమ్మెల్యే పచ్చమట్ల ధర్మరాజు మాట్లాడుతూ**
పరిపాలనా సౌలభ్యం కోసం నూతన జెడ్పీ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. జెడ్పీ ప్రత్యేక అధికారిగా బాధ్యతలు చేపట్టిన కలెక్టర్ కు గ్రామాల్లో తాగునీటి సౌకర్యం, డ్రైనేజీ వ్యవస్థల ఆధునికీకరణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని విజ్ఞప్తి చేశారు. అధికారులు, కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు వీర మహిళలు తెలుగు మహిళలు పాల్గొన్నారు.

## తక్షణమే కలెక్టర్ ఎండిన మామిడి తోటలను పరిశీలించి యుద్ధప్రాతిపదికన రైతులకు నష్టపరిహారం ఇవ్వాలి :- సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దడాల సుబ్బారావులి

**రామాపురం జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 25**
.గురువారం కరువు ప్రాంతాల పర్యటన లో భాగంగా సిపిఎం నాయకులు రామాపురం మండలం వసంత వాండ్ల పల్లి లో పర్యటించి రైతుల సమస్యలు తెలుసుకున్నారు తర్వాత సిపిఎం రాష్ట్రకమిటీసభ్యులుదడాల.సుబ్బారావుమాట్లాడుతూ "చెట్లు ఎండిపోయి మోడులుగా మారాయని భూమి నీరు లేక బీటలు వారి ఎడారిగా మారిందని అయినా అధికారులు ఇంతవరకు పల్లె వైపు కన్నెత్తి కూడా చూడలేదని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 15 ఏళ్లుగా బిడ్డలా పెంచిన చెట్లు కళ్ల ముందే చచ్చిపోతుంటే, కొంతమంది రైతులు కడుపు మండి ఆ చెట్లను నరికి హోటళ్లకు కట్టెలుగా అమ్ముకుంటున్నారు. మరికొంతమంది మాత్రం కొట్టివేయడానికి మనసు రాక, ఎండిన చెట్ల కిందే కూర్చుని కన్నీరు పెడుతున్నారు. ఇది చూసినా చలించని ప్రభుత్వం ఉండటం దారుణం."అన్నారు

**తక్షణ డిమాండ్లు:**
ఈ విషాదాన్ని చూసిన తర్వాత మేము ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు
తక్షణమే జిల్లా కలెక్టర్ స్వయంగా వసంతవాండ్లపల్లెలో ఎండిన 300 ఎకరాల మామిడి తోటలను పరిశీలించాలి.
యుద్ధప్రాతిపదికన నష్టాన్ని నమోదు చేసి, రైతులకు నష్టపరిహారం అందించాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తున్నదని తెలిపారు .

1. ప్రతి ఎండిన చెట్టుకు రూ.15,000, ఎకరాకు రూ.2 లక్షల చొప్పున పరిహారం ఇవ్వాలి.
2. బాధిత రైతుల రుణాలు పూర్తిగా మాఫీ చేయాలి.
3. వసంతవాండ్లపల్లెను తీవ్ర కరువు గ్రామంగా ప్రకటించాలని పేర్కొన్నారు





కలెక్టర్ వెంటనే స్పందించకపోతే, బాధిత రైతులతో కలిసి కలెక్టరేట్ముందు ఎండిన చెట్లతో, బీటలు వారిన మట్టితో నిరసన దీక్షలి చేపడతామని ఆయన హెచ్చరించారు.ఈ పర్యటన లో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎ. రామాంజులు, రామచంద్ర సుధీర్ కుమార్ మాధవ రైతులు రామచంద్రారెడ్డి, శివారెడ్డి, ధర్మారెడ్డి, సుబ్రహ్మణ్యం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రికార్డు స్థాయిలో వేలంపాట ద్వారా పలికిన రెడ్డీస్ కాలనీ వినాయకుడి లడ్డూ రూ.2.12 లక్షలకు లడ్డూ ప్రసాదాన్ని దక్కించుకున్న ఎల్లారెడ్డి ఝాన్సీ (చంద్రకళ)

**రాయచోటి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 25**
రాయచోటి పట్టణంలోని రెడ్డీస్ కాలనీలో కొలువుదీరిన వినాయక స్వామి లడ్డూ ప్రసాదం రికార్డు స్థాయిలో రూ.2 లక్షల 12 వేలకు వేలం పలికింది. ఎల్లారెడ్డి ఝాన్సీ (చంద్రకళ) లడ్డూ ప్రసాదాన్ని వేలంలో దక్కించుకున్నారు.ఈ సందర్భంగా లడ్డూ ప్రసాదాన్ని దక్కించుకున్న ఝాన్సీ కుటుంబ సభ్యులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అగ్రగామి గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు ఝాన్సీ కుటుంబ సభ్యులను శాలువాలతో సత్కరించి, స్వామివారి జ్ఞాపికను అందజేశారు.అనంతరం లడ్డూ ప్రసాదాన్ని ఝాన్సీ కుటుంబ సభ్యులకు అందజేసి, బ్యాండు బాజాలు, బాణాసంచా నడుమ ఘనంగా ఊరేగింపు నిర్వహించారు. యువత డీజే సంగీతానికి ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ ఝాన్సీ నివాసం వరకు ఊరేగింపుగా వెళ్లారు.





ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు, యువత, వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..గత ఏడాది వినాయక స్వామి వారి లడ్డుప్రసాదం రూ.1.93 లక్షలకు వేలం పాట ద్వారా మద్దిరేవుల రెడ్డి శేఖర్ రెడ్డి దక్కించుకున్నట్లు కమిటి నిర్వాహకులు గుర్తు చేశారు.
ఏది ఏమైనప్పటికీ స్వామి వారి లడ్డు ప్రసాదం ఏడాది ఏడాదికి బారి స్థాయిలో పలుకుతుండడం పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.లడ్డు ప్రసాదాన్ని దక్కించుకున్న వారికి వారి కుటుంబ సభ్యులకు ఆ వినాయకుడి స్వామి ఆశీస్సులతో వారు చేపట్టే ప్రతి కార్యక్రమం విజయవంతం కావాలనినిర్వాహకులు,స్థానికప్రజలు ఆకాక్షించారు.



## వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కు శుభాకాంక్షల వెల్లువ

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా సెప్టెంబర్ 25 ద్వారకాతిరుమల**
గోపాలపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ యద్దనపూడి బ్రహ్మరాజు పుట్టినరోజు వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి.
ఉదయం ఆయన కుటుంబ సమేతంగా ద్వారకాతిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం తన క్యాంపు కార్యాలయంలో అభిమానుల మధ్య కేకు కట్ చేశారు.ఈసందర్భంగాగోపాలపురం శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

# భర్త ఇంటి ముందు భార్య బైఠాయింపు







**నరసాపురం సెప్టెంబర్ 25**
**జనసముద్రం ప్రతినిధి ధనంజయ్**

తనను కాపురానికి రానివ్వాలని కోరుతూ భర్త ఇంటి ముందు భార్య బైరాయించిన సంఘటన నరసాపురం మండలం ఎల్బీచర్లలో బుధవారం చోటు చేసుకుంది. ఈ ఘటనకు సంబంధించి ఆమె వివరాల ప్రకారం ఎల్బీచర్ల బయ్యనపాలేనికి చెందిన కొమరాడ నాగదుర్గా ప్రసాద్కు మొగల్తూరు మండలం కొత్తోటకు చెందిన దేవీదివ్యతో 2019లో వివాహమైంది. అదనపు కట్నం, బంగారం తీసుకురావాలని అత్త దేవీపద్మావతి, భర్త నాగ దుర్గాప్రసాద్ వేధించేవారు. ఈ క్రమంలో మొగల్తూరు పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేశానని దేవీ దివ్య తెలిపారు. తనకు ఇచ్చిన విడాకుల నోటీసుకు సంబంధించి తనను కాపురానికి తీసుకువెళ్లమని కోర్టు తీర్పునిచ్చింద న్నారు.

ఈ నేపథ్యంలో ఎల్బీచర్లలో ఉన్న తన భర్త ఇంటికి తిరిగి రాగా గత ఎనిమిది రోజు లుగా భర్త, అత్త ఇంటికి తాళం వేసి వెళ్లిపోయారన్నారు. దీంతో తాను తన కుటుంబ సభ్యులు అత్తింటి వద్ద బైఠాయించినట్లు ఆమె తెలిపారు.

# యనమదుర్రు డ్రెయిన్ ఉగ్రరూపం
# అల్పపీడనం ప్రభావంతో భారీగా పెరిగిన నీటి ప్రవాహం



**భీమవరం, సెప్టెంబర్ 25 జనసముద్రం ప్రతినిధి ధనుంజయ్**

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో పశ్చిమగోదావరి జిల్లాలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. భారీ వర్షాల కారణంగా భీమవరం పరిసర ప్రాంతాల్లోని యనమదుర్రు డ్రెయిన్లో నీటి ప్రవాహం ఒక్కసారిగా పెరిగింది.

యనమదుర్రు డ్రెయిన్ ఉగ్రరూపంతో ప్రవహిస్తుండటంతో పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, అత్యవసర పరిస్థితుల్లో అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. భారీ వర్షాల నేపథ్యంలో డ్రెయిన్లు, కాలువలు, లోతట్టు ప్రాంతాల పరిస్థితిని అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు.

# ద్వారకాతిరుమలలో నేత్రపర్వంగా
# గణపతి నిమజ్జన వేడుకలు



**జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా సెప్టెంబర్ 25 ద్వారకాతిరుమల**

ద్వారకాతిరుమల చెరువు వీధిలో నిర్వహించిన 42వ వార్షికోత్సవ గణపతి నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా ముగిశాయి. 12 రోజుల పాటు భక్తిశ్రద్ధలతో సాగిన ఈ వేడుకలు ఆఖరి రోజున జరిగిన వినాయక నిమజ్జనంతో కన్నుల పండువగా సాగాయి. స్థానిక చెరువు వీధి సెంటర్లో కొలువుదీరిన విఘ్నేశుడికి ఉత్సవ దినాల్లో నిత్యం ప్రత్యేక పూజలు, అర్చనలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. చివరి రోజు స్వామివారి నిమజ్జన వేడుకను కమిటీ సభ్యులు అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టారు. వినాయక స్వామి ఊరేగింపు వాహనాన్ని రకరకాల తాజా పూలతో అద్భుతంగా అలంకరించారు. జై గణేష్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కాళికా వేషధారణ నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. డీజే సంగీతపు హోరులో యువకులు ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ, జై గణేష్ నినాదాలతో ఊరేగింపులో పాల్గొన్నారు. భక్తుల జయజయధ్వానాల మధ్య వినాయక స్వామి నిమజ్జన కార్యక్రమం విజయవంతంగా పూర్తయింది.

# వైభవంగా శ్రీ లక్ష్మీ గణపతి స్వామి నిమజ్జన ఊరేగింపు



**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా సెప్టెంబర్ 25 ద్వారకాతిరుమల**

ద్వారకాతిరుమలలో గణపతి నవరాత్రుల వేడుకలు అత్యంత వైభవంగా ముగిశాయి. నవరాత్రుల ముగింపు సందర్భంగా వసంతనగర కాలనీలోని శ్రీ లక్ష్మీ గణపతి స్వామివారి ఆలయం వద్ద గ్రామస్థుల సహకారంతో గణనాథుని నిమజ్జన ఊరేగింపు కన్నుల పండువగా నిర్వహించారు. స్వామివారు ప్రత్యేకంగా అలంకరించిన పుష్ప వాహనంపై ఆసీనులై భక్తులక
ు దివ్యదర్శనమిచ్చారు.

ఊరేగింపులో ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా కాళికా నృత్యాలు, సంప్రదాయ బుట్టబొమ్మల విన్యాసాలు, యువతను ఉత్సాహపరిచిన డీజే నృత్యాలు భక్తులను పరవశింపజేశాయి. గణపతి బప్పా మోరియా నినాదాలు, మంగళవాయిద్యాల నడుమ సాగిన ఈ నిమజ్జన ఊరేగింపు ద్వారకాతిరుమల పురవీధుల గుండా కోలాహలంగా సాగింది. స్థానిక గ్రామస్థులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా ప్రశాంత వాతావరణంలో నిమజ్జన కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

9494184136
fb/janasamudram
www.janasamudram.com
www.epaper.janasamudram.com
youtube / janasamudram.com

# రిజిస్ట్రేషన్ లేకుండా రైతుల స్వాధీనంలో ఉన్న భూములకు శాశ్వత పరిష్కారం
# సర్వే ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించిన కలెక్టర్ చదలవాడ నాగరాణి

**మొగల్తూరు సెప్టెంబర్ 25**
**జనసముద్రం పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి**

రిజిస్ట్రేషన్ లేకుండా చాలా కాలంగా రైతుల స్వాధీనంలో ఉన్న భూములకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా జిల్లా యంత్రాంగం ప్రత్యేక చర్యలు చేపట్టిందని పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు చేపట్టిన ఈ ప్రక్రియలో భాగంగా శుక్రవారం మొగల్తూరు మండలంలోని జగన్నాథపురం, పాతపాడు, కాళీపట్నం, కాళీపట్నం వెస్ట్ గ్రామాల్లో కలెక్టర్ పర్యటించారు.

భూముల వివరాల పరిశీలన కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక బృందాల పనితీరును కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆయా గ్రామాల్లో రైతుల నుంచి బృందాలు సేకరిస్తున్న భూ వివరాలు, హక్కు



పత్రాలు, పాత రికార్డులు, ఇతర ఆధారాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.

అనంతరం కాళీపట్నం వెస్ట్ గ్రామంలోని రైతు సేవా కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్.. రైతుల నుంచి వివరాలు సేకరిస్తున్న బృందాలతో మాట్లాడారు. భూములకు సంబంధించిన హక్కు పత్రాలు, అందుబాటులో ఉన్న ఇతర ఆధారాలను క్షుణ్ణంగా పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. భూ వివరాల సేకరణలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండాఅత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. చాలా కాలంగా రిజిస్ట్రేషన్ లేకుండా రైతుల స్వాధీనంలో ఉన్న భూములకు పరిష్కారం చూపే ప్రక్రియలో భాగంగా చేపడుతున్న సర్వే, పత్రాల సేకరణను నిబంధనలకు అనుగుణంగా నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. భూముల యజమానులు, రైతులు తమ వద్ద ఉన్న హక్కు పత్రాలు, పాత రికార్డులు, ఇతర సంబంధిత ఆధారాలను అధికారులకు అందించి సర్వే, పరిశీలన ప్రక్రియకు పూర్తిగా సహకరించాలని కలెక్టర్ కోరారు.

ఈ పర్యటనలో నరసాపురం ఆర్డీవో దాసిరాజు, మొగల్తూరు తహసీల్దార్ షేక్ మహమ్మద్ ఫరూక్, సంబంధితడీటీలు, మండల సర్వేయర్లు, వీఆర్వోలు, సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొంటున్నారు

# ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో జాతీయ నులిపురుగుల దినోత్సవం

**జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్.తేది సెప్టెంబర్ 25**

అల్లూరి జిల్లా కొయ్యూరు మండలం మర్రిపాలెం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో శుక్రవారం జాతీయ నులిపురుగుల దినోత్సవం (ఎన్ డి డి) నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సుధ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది.

ఈ సందర్భంగా 2 నుంచి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు మధ్యాహ్న భోజనం అనంతరం నులిపురుగుల నివారణ మాత్రలను అందించారు.

నులిపురుగుల నివారణ మాత్రలు తీసుకోవడం




ద్వారా నులిపురుగుల సమస్యతో పాటు రక్తహీనతను నివారించడంలో సహాయపడుతుందని ఆరోగ్య సిబ్బంది అవగాహన కల్పించారు.

అలాగే ప్రతి ఒక్కరూ చేతులను సబ్బుతో శుభ్రంగా కడుక్కోవాలని సూచించారు.

జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని ప్రతి ఆరు నెలలకు ఒకసారి నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్వో వి.సత్యరాజు, ఏఎన్ఎం సీహెచ్. నాగరత్నం, ఆశ డి. నీలవేణి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డౌనూరు సిబ్బందితో పాటు కళాశాల అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

# బకులూరు రంగురాళ్ల తవ్వకాలకు పూర్తిస్థాయి అనుమతి లేకుండానే తవ్వకాలు.
# అనుమతులు రద్దు చేయాలని గిరిజన యువకుడు పాటి చంద్రశేఖర్ డిమాండ్

**జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్.తేది సెప్టెంబర్ 25**

అల్లూరి జిల్లా కొయ్యూరు మండలం బకులూరు రంగురాళ్ల క్వారీలో రంగురాళ్లు తవ్వేందుకు పూర్తిస్థాయి అనుమతి లేకుండానే తవ్వకాలు ఎలా జరుపుతారని గిరిజన యువకుడు పాటి చంద్రశేఖర్ ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఏజెన్సీ గిరిజన ప్రాంతంలో 1/70 చట్టానికి విరుద్ధంగా, పీసా కమిటీకి తెలియజేయకుండా, ఎటువంటి గ్రామసభ తీర్మానం లేకుండా క్వారీకి అనుమతులు ఇవ్వడం సరికాదన్నారు. తనకు అందిన సమాచారం మేరకు రంగురాళ్ల తవ్వకానికి పూర్తిస్థాయి అనుమతులు ఇంకా ఇవ్వలేదని, అయినప్పటికీ యంత్రాలతో యథేచ్ఛగా తవ్వకాలు చేస్తున్నారని మండిపడ్డారు. క్వారీకి 2013లోనే అనుమతులు వచ్చినట్లు ప్రజలను మభ్యపెడుతున్నారని, వాస్తవానికి ఇటీవల కాలంలోనే అనుమతులు తెచ్చుకునేందుకు సన్నాహాలు చేస్తున్నారని ఆరోపించారు. పచ్చని



చెట్లను, అడవిని నాశనం చేస్తూ పర్యావరణాన్ని పాడుచేస్తుంటే ప్రభుత్వం, అధికారులు ఏమీ పట్టనట్లు అనుమతులు ఇస్తున్నారంటే, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఏమైపోయినా పర్వాలేదనే ఆలోచనతో వ్యవహరిస్తున్నారనడంలో అతిశయోక్తి లేదని స్పష్టం చేశారు. ఏజెన్సీలో ప్రత్యేక చట్టాలు, హక్కులు ఉన్నా వాటిని తుంగలో తొక్కి ప్రజలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. క్వారీకి ఆనుకొని ఉన్న జీడి మామిడి తోటలు ఉన్న రైతులను కూడా అటువైపు రానివ్వకుండా తవ్వకాలు జరుగుతున్నాయంటే మైనింగ్ మాఫియా ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చని, ప్రజల కన్నా మైనింగ్ మాఫియా పట్లే ప్రభుత్వాలకు మక్కువ ఎక్కువగా ఉందని విమర్శించారు. ప్రజల తరపున పోరాటం చేస్తామని చెప్పుకునే సీపీఐ జిల్లా కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ పేరును బినామీగా పెట్టుకొని ఖనిజ సంపదను దోచుకునేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. ఇప్పటికే బకులూరు గ్రామస్తులు ఈ విషయంపై హైకోర్టులో పిటిషన్ వేశారని, కనుక నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న రంగురాళ్ల తవ్వకాలను వెంటనే నిలిపివేసి, ఇచ్చిన అనుమతులను రద్దు చేసి గిరిజన ప్రజల మనుగడను కాపాడాలని మైనింగ్, రెవెన్యూ అధికారులను చంద్రశేఖర్ విజ్ఞప్తి చేశారు.

H.O. Mobile : 9494184136
JANASAMUDRAM NEWS
Telugu Daily
RNI APTEL : 16151
జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
Published by Rajeshwari Publications
www.janasamudram.com fb/janasamudram 9494184136

RNI:APTEL/2021/16151
జనసముద్రం న్యూస్
Telugu Daily
जनासमुद्रम न्यूस Janasamudram News జన సముద్రం న్యూస్
విలేఖరులు కావలెను
జనసముద్రం న్యూస్ పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..
సంప్రదించండి..9494184136
www.janasamudram.com
www.epaper.janasamudram.com

# విలేఖరులు కావలెను

జనసముద్రం న్యూస్ ప్రతి అక్షరం జనం కోసం

http://www.janasamudram.com

జనసముద్రం న్యూస్ పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..




జనసముద్రం న్యూస్ ప్రతి అక్షరం జనం కోసం

సంప్రదించండి..

9494184136


Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL / 2021 / 16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb / janasamudram